RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 256 మంగళవారం 15 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు

# 3500 మందిని ఎంపిక చేయండి




- ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులనుఎంపికచేయాలని ఆదేశం
- భూభారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాలని సూచనరి
- భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోం
- జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా

## తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి ఎస్సీ వర్గీకరణ




- 30 ఏళ్ల పోరాటానికి తెర
- ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసిన న్యాయశాఖ
- ఈనెల 8న ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించిన గవర్నర్
- ఎస్సీ వర్గీకరణ జీవో కాపీని సీఎం రేవంత్ రెడ్డికి అందించిన మంత్రులు

## టీటీడీ ఎస్వీ అన్నదానం ట్రస్టుకు పవన్ భార్య భారీ విరాళం




- సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి తమ కుమారుడు సురక్షితంగా బయటపడంతో ఆమె శ్రీవారికి మొక్కులు
- కుమారుడు మార్క్ శంకర్ పేరుతో రూ.17లక్షల చెక్కును అధికారులకు అందజేత
- వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో అన్నా
- దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆమెకు వేద పండితులు వేదాశీర్వచనం

## అయోధ్య గర్భగుడి శిఖరంపై 161 అడుగుల కలశం




శరవేగంగా రామాలయ నిర్మాణ పనులు

రామాలయ గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల ఎత్తైన కలశం ప్రతిష్ఠ

## అంబేద్కర్ కలలన్నీ

# కాంగ్రెస్ వల్లే నాశనం

- స్వార్థం కోసం వక్ఫ్ రూల్ ఛేంజ్
- కాంగ్రెస్ పార్టీపై మోదీ తీవ్ర విమర్శలు
- ఓటు బ్యాంక్ వైరస్‌ను వ్యాప్తి చేస్తుందంటూ వ్యాఖ్యలు
- హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన




కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ రూల్స్?ను తమ స్వార్థానికి మార్చేసిందని కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకించిస్తున్న కాంగ్రెస్ పార్టీ "ఓటు బ్యాంకు వైరస్"ను వ్యాప్తి చేసిందని మండిపడ్డారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ వాళ్లను కాంగ్రెస్ రెండో తరగతి పౌరులుగా చూస్తోందని మోదీ ఆరోపించారు. - మిగతా 2 లో

# అంబేడ్కర్ విదేశీ విద్యాదీవెన

## మళ్లీ ప్రారంభిస్తాం

- గుంటూరు జిల్లా పొన్నెకల్లులో సీఎం చంద్రబాబు పర్యటన
- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులురి
- సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తా
- కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు
- రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచా
- దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది



సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. అలానే అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని తెలిపారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో సీఎం పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారని కొనియాడారు . - మిగతా 2 లో

## మరోసారి ఏపీ క్యాబినెట్ భేటీ




- రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి కంకణం కట్టుకున్న సీఎం చంద్రబాబు
- రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం
- వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చ
- ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ!

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 15 - 04 - 2025



## తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి ఎస్సీ వర్గీకరణ



30 ఏళ్ల పోరాటానికి తెరపడి ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చిందని మంత్రివర్గ ఉపసంఘం ఛైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా, ఉద్యోగాల్లో తక్షణం ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలవుతాయని వెల్లడించారు. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్లు, జీవోలు జారీ చేసినట్లు తెలిపారు. తొలికాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కమిటీ అందించింది.సీఎంకు తొలి కాపీ : రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వచ్చింది. దాదాపు 30 ఏళ్ల పాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా అమల్లోకి తీసుకొస్తూ సర్కారు ఉత్తర్వులు, నిబంధనలు జారీ చేసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి రోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఉత్తర్వుల తొలి కాపీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించింది.అందరి సూచనలతోనే వర్గీకరణ : అనంతరం జరిగిన మీడియా సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడారు. ఎస్సీల్లోని 59 ఉపకులాలను ఏకసభ్య కమిషన్ సిఫార్సుల మేరకు అందరి సూచనలనూ పరిగణనలోకి తీసుకొని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. దేశంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి చెప్పారు.ప్రిఫరెన్షియల్ విధానం : ఎస్సీ వర్గీకరణ అమల్లోకి రావడంతో ప్రభుత్వ ఉద్యోగాలను క్రమబద్ధంగా, సమాన పద్ధతిలో భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రిఫరెన్షియల్ విధానాన్ని అవలంభించనుంది. ఆగస్టుకు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు వర్గీకరణ రిజర్వేషన్లు వర్తించవని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు. వర్గీకరణ కోసం ఆగస్టు నుంచి కొత్త నోటిఫికేషన్లు నిలిపివేసినట్లు మంత్రి చెప్పారు. త్వరలోనే కొత్త ఇవ్వనున్నామని వాటిలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం రిజర్వేషన్లు అమలవుతాయని చెప్పారు.వర్గీకరణ వల్ల ఎస్సీల్లోని 26 ఉపకులాల్లో కేవలం లక్ష78వేల మందిపై మాత్రమే ప్రభావం చూపుతుందని మంత్రి దామోదర రాజనర్సింహా తెలిపారు. నెలాఖరు నాటికి సుమారు 55వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు రానున్నాయని స్పష్టం చేశారు."విద్య, ఉద్యోగాల్లో ఇకపై ఎస్సీ వర్గీకరణ అమలు కానుంది. ఇకపై భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నాం. ఇకపై ఇచ్చే అన్ని నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ వర్తింపు అవుతుంది" -ఉత్తమ్ కుమార్? రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి.

## అయోధ్య గర్భగుడి శిఖరంపై 161 అడుగుల కలశం



అయోధ్య రామాలయంలోని గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల ఎత్తైన కలశాన్ని ప్రతిష్ఠించారు. వేద ఆచార్యులు ఈ మహత్తర కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. దీంతో జన్మస్థల సముదాయంలో నిర్మించిన ఆలయాలలో శబ్ద రుషుల ప్రతిష్ఠ కూడా పూర్తైంది. ఆలయ సముదాయంలో నిర్మిస్తున్న పరకోటలోని 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాన్ని మరికొద్ది రోజుల్లో ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం ఆలయ నిర్మాణ కార్మికులు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు.

'గర్భగుడి శిఖరం పని పూర్తి'బైశాఖి పర్వదినం, డాక్టర్ భీమ్ రావ్ అంబేడ్కర్ జయంతి నాటికి శ్రీరాముడి ఆలయ గర్భగుడి శిఖరం పని పూర్తయిందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ తెలిపారు. సోమవారం ఉదయం 9.15 గంటలకు కలశ ప్రతిష్ఠ పూజలతో ప్రారంభింభమైందని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు శిఖరంపై కలశ ప్రతిష్ఠ పూర్తైందని వెల్లడించారు.

గర్భగుడి ప్రధాన శిఖరంపై 161 అడుగుల కలశం

"ఆలయ సముదాయంలోని పరకోట నిర్మిస్తున్న 6 దేవాలయాల పైభాగంలో కూడా కలశాలు ఏర్పాటు చేస్తాం. ఆలయంలోని గ్రౌండ్ ఫ్లోర్?లో రామ్ లాల్లా కూర్చుని ఉన్నారు. మొదటి అంతస్తులో రామ్ దర్బార్ ఉంది. 6 ఆలయాలలో దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. అంతేకాకుండా సత్య మందిరాలలో విగ్రహాల ప్రతిష్ఠ పూర్తయింది. మిగిలిన శేషావతార్ ఆలయం ఈ ఏడాది పూర్తవుతుంది." అని చంపత్ రాయ్ తెలిపారు.

రామాలయానికి బెదిరింపులు

కాగా, అయోధ్య రామాలయానికి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ రావడం వల్ల కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు భద్రతను మరింత పెంచారు. అయితే, దీనిపై ఆలయ అధికారులు, పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అధికారిక మెయిల్? ఐడీకి ఆదివారం రాత్రి బెదిరింపు మెయిల్ వచ్చినట్లు స్థానిక మీడియా తెలిపింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పోలీసులకు సమాచారం అందించారు.

రాముడి నుదిటిపై సూర్య తిలకం

ఇటీవల అయోధ్య రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు గ్రాండ్ గా జరిగాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత వచ్చిన రెండో శ్రీరామ నవమి కావడం వల్ల సంబరాలు అంబరాన్నంటాయి. రామయ్య దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై సూర్య తిలకం చూసి భక్తులు తన్మయత్వం చెందారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యాదీవెన మళ్లీ ప్రారంభిస్తాం

మొదటిపేజీ తరువాయి

రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారని అన్నారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సీఎం తెలిపారు.

**అంబేడ్కర్ విదేశీ విద్యాదీవెన మళ్లీ ప్రారంభిస్తా: సీఎం చంద్రబాబు**

ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వివరించారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారని అన్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నానని సీఎం తెలిపారు. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయని అలానే రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వివరించారు. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అలానే వారికి 8 లక్షల ఎకరాలను టీడీపీ ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.ఎప్పుడూ చూడని భయంకర రాజకీయం 2019-24 మధ్య చూశాను. చివరకు నేను కూడా బయటకు రాలేని పరిస్థితి గత నాయకులు కల్పించారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కింద చెట్లను నరికివేశారు. ప్రజల అభిమానంతో టీడీపీ తరపున 94 శాతం అభ్యర్థులు గెలిచారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సంక్షేమం ఇస్తున్న ప్రభుత్వం మాది. రాజ్యాంగం ఒక పుస్తకం కాదు పవిత్ర గ్రంథం. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అంబేడ్కర్ దశ దిశ చూపించారు. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషిచేస్తున్నాము.అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు



సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు.

# అంబేడ్కర్ కలలన్నీ కాంగ్రెస్ వల్లే నాశనం



మొదటిపేజీ తరువాయి

హరియాణాలో పర్యటించిన మోదీ సోమవారం హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యకు తొలి వాణిజ్య విమానాన్ని ప్రారంభించారు. హిసార్ ఎయిర్‌పోర్ట్‌లో కొత్త టెర్మినల్,ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'వక్ఫ్ పేరుతో భారత్‌లో లక్షల హెక్టార్ల భూమి ఉంది. వక్ఫ్ ఆస్తుల నుంచి ప్రయోజనాలను పేదలకు, ఇంకా అవసరమైన వారికి ఇచ్చి ఉంటే అది వారికి ప్రయోజనం చేకూర్చేది. కానీ ఈ ఆస్తుల నుంచి భూ మాఫియా మాత్రమే ప్రయోజనం పొందుతోంది. ముస్లీం నవతరం సైకిళ్లకు పంక్చర్లు వేసుకుని బతకాల్సిన పనిలేదు. ఆ మాఫియా ఎవరి భూమిని దోపిడి చేస్తోంది? నిజానికి అనేకమంది ముస్లీం మహిళలు భారత ప్రభుత్వానికి లేఖలు రాసిన తర్వాతే ఈ వక్ఫ్ గురించి చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ సవరించిన వక్ఫ్ చట్టంతో పేదల దోపిడి ఆగిపోతుంది. కొత్త వక్ఫ్ చట్టం ప్రకారం ఏ ఆదివాసీకి చెందిన భూమిపై లేదా ఆస్తిపై వక్ఫ్ బోర్డు చేయి వేయలేదు. పేద ముస్లీంలు, పస్మాంద ముస్లీంలు, ముస్లీం మహిళలు, ముస్లీం వితంతు మహిళలు, ముస్లీం పిల్లలు వారి హక్కులను పొందుతారు. ఇదే నిజమైన సామాజిక న్యాయం' అని ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నారు.

'అంబేద్కర్ కలలను కాంగ్రెస్ పార్టీ నాశనం చేసింది'

కాంగ్రెస్ రాజ్యాంగాన్ని నాశనం చేసే పార్టీగా మారిందని నరేంద్ర మోదీ ఆరోపించారు. 'డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమానత్వాన్ని తీసుకురావాలని, ప్రతి పేదవాడు గౌరవంగా తల ఎత్తుకుని జీవించాలని కోరుకున్నారు. కానీ కాంగ్రెస్ మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్?ను వ్యాప్తి చేసింది. పేదవాడి కలలను అడ్డుకుంది. కాంగ్రెస్ కాలంలో ఎస్?సీ, ఎస్?టీ ఓబీసీలకు బ్యాంకులు తలుపులు కూడా తెరవలేదు. అప్పులు, సంక్షేమ పథకాలు అన్నీ కలగానే ఉండేవి. కానీ ఇప్పుడు జన్? ధన్? ఖాతాల్లో అత్యధిక లబ్ధిదారులు వాళ్లే ఉన్నారు. అంబేద్కర్? బ్రతికి ఉన్నప్పుడు ఆయనను అవమానించింది. రెండు సార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసింది. ఆయనకు కాంగ్రెస్ పార్టీ చేసినది మర్చిపోకూడదు' అని మోదీ అన్నారు.

# మరోసారి ఏపీ క్యాబినెట్ భేటీ

మొదటిపేజీ తరువాయి

రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మంగళవారం జరిగే ఏపీ క్యాబినెట్ సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రి మండలి మరోసారి సమావేశం కానుంది. మంగళవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఏపీ క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో మంత్రులు పలు కీలక అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. రాజధాని అమరావతి సహా ఏపీ అభివృద్ధికి సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు రేపు జరిగే సమావేశంలో రాజధాని, సీఆర్డీయే, నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల నిర్మాణం వంటి కీలక అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల



పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

## ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు 3500 మందిని ఎంపిక చేయండి

మొదటిపేజీ తరువాయి




భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సీఎం రేవంత్ కలెక్టర్లను వివరించారు. ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం ముగిసింది. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని, జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలని, ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని ఆదేశించారు.తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్?ను అమలు చేయాలని, నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించండని అన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు.గిగ్ వర్కర్ల భద్రతపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష : తెలంగాణ రాష్ట్రంలో గిగ్ వర్కర్ల భద్రత కోసం చట్టం తయారు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కార్మిక శాఖ సిద్ధం చేసిన బిల్లు ముసాయిదాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులు, యూనియన్ నేతలతో చర్చించారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్ల బిల్లు ముసాయిదాను ఆన్‌లైన్‌లో పెట్టి ప్రజల నుంచి అభిప్రాయాలు, అభ్యంతరాలు, సూచనలు స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గిగ్ వర్కర్ల భద్రతపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నెల 25 నాటికి తుది ముసాయిదా సిద్ధం చేసి వచ్చే నెల 1 న కార్మిక దినోత్సవ చట్టం అమల్లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేయాలని కార్మిక శాఖకు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు. ముసాయిదాకు ఆయన పలు మార్పులు చేర్పులు సూచించారు.రాష్ట్రంలో ఫుడ్ డెలివరీ, ట్రాన్స్ పోర్ట్, ప్యాకేజ్ డెలివరీల్లో సుమారు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు ఉన్నారని, గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిననట్లు సీఎం గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్? వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.ప్రజావాణి కార్యక్రమంపై సీఎం సమీక్ష : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్?లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణిలో ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిలో ఎన్ని పరిష్కారమయ్యాయి. అర్జీల పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్క్?లు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని చెప్పారు.ప్రజావాణి అర్జీలను పరిష్కరించేందుకు మరింత పారదర్శకమైన, సమర్థవంతమైన విధానాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్?లో జరిగే ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్ లైన్?లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## టీటీడీ ఎస్వీ అన్నదానం ట్రస్టుకు పవన్ భార్య భారీ విరాళం

ఏపీ డిప్యూటీ సీఎం సతీమణి అన్నా లెజినోవా.. టీటీడీ ఎస్వీ అన్నదానం ట్రస్టుకు భారీ విరాళం అందించారు. సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి తమ కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు.అయితే బాలుడు సురక్షితంగా బయటపడంతో ఆమె శ్రీవారికి మొక్కు చెల్లించుకునేందుకు తిరుమల వచ్చిన విషయం తెలిసిందే.అందులో భాగంగానే మధ్యాహ్నం అన్నవితరణకు అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చారు. తమ కుమారుడు మార్క్ శంకర్ పేరుతో రూ.17లక్షల చెక్కును అధికారులకు అందజేశారు. దీంతో ఆమెను ప్రశంసిస్తూ జనసేన నేతలు, మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.ఇక వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో అన్నా పాల్గొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో ఆమెకు వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆ తర్వాత ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అంతే కాకుండా ఆదివారం నాడు శ్రీవారికి తలనీలాలు సమర్పించారు అన్నా లెజినోవా. కుమారుడు మార్క్‌శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలలోని గాయత్రి సదనంలో టీటీడీ ఉద్యోగుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు. అనంతరం క్షేత్ర సంప్రదాయం నియమాలను పాటించారు. ముందుగా ఆలయ మాడ వీధుల్లోకి చేరుకుని శ్రీ భూ వరహా స్వామి ఆలయంకు చేరుకున్నారు. అనంతరం శ్రీ భూ వరహా స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూ వరహా స్వామి దర్శనం అనంతరం కల్యాణకట్టకు చేరుకొని అక్కడ భక్తులందరితోపాటు తలనీలాలు సమర్పించారు.వివాహానికి ముందు అన్నలెజినోవా క్రిస్టియన్ అయినప్పటికి పవన్ సతీమణిగా మారిన తర్వాత ఆమె హింధూదర్మాన్ని పాటిస్తూ పూజలు చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే పలుమార్లు పవన్ కల్యాణ్ వెంట దైవదర్శనానికి కూడా వెళ్లారు. రీసెంట్ గానే కుంభమేళాలో పవన్ తో కలిసి పవిత్రస్నానం కూడా ఆచరించారు. ఇప్పుడు తిరుమలకు వచ్చి సాధారణ భక్తురాలిగానే తలనీలాలు సమర్పించడం.. డిక్లరేషన్ ఇవ్వడంపై సోషల్ మీడియాలో వివాదం నడుస్తోంది. క్రిస్టియన్ అయిన ఆమెతో బలవంతంగా కావాలనే ఇలా చేయిస్తున్నారని కొందరు రాద్ధాంతం చేస్తుంటే .. పవన్ అభిమానులు, జనసైనికులు మాత్రం ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు.



# పూర్ణ గిరి లక్ష్మీ నరసింహుడు కళ్యాణం ...కమనీయం

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రతిది ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 14 :** పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక బ్రమోత్సవాల లో భాగంగా సోమవారం అంగరంగ వైభవంగా కళ్యాణం మహోత్సవం నిర్వహించారు. మండలంలోని నవత్ పల్లి గ్రామంలో స్వయంభు నరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం స్వామి వారి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ. తరువాత స్వామి మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులచే సుదర్శన లక్ష్మి నరసింహ హెూమం నిర్వహించారు.10 గంటలకు మేళతాళాలతో పూర్ణగిరి శ్రీ సుదర్శన లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం ప్రారంభై వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా కొనసాగింది. కళ్యాణ మహోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్ని కల్యాణాన్ని తిలకించి అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వితరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 9 సంవత్సరాల నుండి స్వామి వారి కళ్యాణం నిర్వహించబడు తుందని, అందులో ఈ రోజు స్వామి వారి కళ్యాణం లో నేను పాల్గొనడం అదృష్టం గా భావిస్తున్నాను అన్నారు.దాతల సహకారంలో కళ్యాణం గొప్పగా నిర్వహించారని అభినందించారు. ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవంలో దాదాపు 5 వేల మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. బ్రమోత్సవాల్లో ఆలయ భద్రతకు మరియు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు చేపట్టారు. భువనగిరి పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. రానున్న కాలంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి బ్రమోత్సవాలు మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన దాత మొసలి ఉదయ్ కుమార్ రెడ్డి దంపతులు,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ కుమార్ గౌడ్, పీసీసీ మెంబర్ తంగెళ్లపల్లి రవి కుమార్, సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, నవాత్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, నందనం మాజీ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకరబాబు గౌడ్ మరియు రావి సురేష్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు సురపంగ పద్మ నర్సింహా, ఎల్లంల జంగయ్య యాదవ్, బత్తిని సుధాకర్ గౌడ్, పబ్బతి ఉప్పలయ్య మరియు ఎల్లంల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట బాలకిషన్ గౌడ్ మరియు గుడి సేవకులు కొత్తపల్లి నాగయ్య, కంబాలపల్లి రఘునాథ్ మరియు భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచంలో ఎటువైపు చూసిన అంబేద్కర్ మార్క్

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 14 :** ప్రపంచంలో ఎటువైపు చూసినా అంబేద్కర్ మార్క్ మార్క్ కనిపిస్తుంది అని, వక్తలు కొనియాడారు.సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన 134వ జయంతి ఉత్సవ వేడుకలలో పాల్గొని ప్రసంగించారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించా నులని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం దగ్గర 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిల్లా ఎస్సీ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే స్వాతంత్రం తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో



దేశం ముందుకు పోతుందన్నారు .సమాజంలో బాధ్యతలను, పదవులను , సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు. దేశంలో, ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు.మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు.చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు.అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు. ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి,జె ఏ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, వివిధ సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారు కేవలం ఎస్సీ ఎస్టీ వర్గాలకు మాత్రమే చెందినవాడు కాదు ఆయన మన అందరి దైవం

రాజ్యాంగ నిర్మాత, ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెద్కర్ గారు అందరికీ స్ఫూర్తిదాయకంబి

అంబేద్కర్ యూవజన సంఘం నాయకులు జినక శేఖర్

**మహబుబాబాద్ జిల్లా చిన్న గుడురు ఎప్రిల్ :** భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నా నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్బంగా చిన్నగూడూర్ మండల కేంద్రంలోమండల అంబెద్కర్ యూవజన సంఘం నాయకులు జినక శేఖర్ అధ్యక్షతన అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్, కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు మూల మురళీధర్ రెడ్డి ఈసందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహనేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లిరాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీలి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. లిఅణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు డాక్టర్ బి అర్ అంబేద్కర్ లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ,రావుల ప్రమోద్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ మండల మాజీ జడ్పీటీసీ మూల సునీతమురళీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ బిక్కు నాయక్, మండలకాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్ ,కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుజంపాల శోభతెలంగాణ ఉద్యమకారులు చిత్తారి సోమన్న,సీపీఐ పార్టీ నాయకులు గునిగంటి



మోహన్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తెం రమేష్, గాడిపల్లి అనిల్ మండల కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ గాడిపల్లి జీవన్ కుమార్ మైనారిటీ సెల్ అధ్యక్షులు జంగిర్ పాషా, దాసరి శ్రీనివాస్,,గంగరబోయిన శ్రీనివాస్ వాసం సుధాకర్, పట్ల గంగన్న యండి బషీర్ ,పులి చందు, సుధగాని సాయి యువజన నాయకులు వివిధ పార్టీల,ప్రజాప్రతినిధుల,మేధావులు,గ్రామస్తులు పది గ్రామ పంచాయతీ,రాజకీయనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి గొంతుక భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

ఆర్థిక,సామాజిక,రాజకీయ స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి సాధించిన మహోన్నతమైన వ్యక్తి

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఎప్రిల్ :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి ఉదయం కోర్టు సెంటర్లో ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహనికి ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూలు కులాలు, ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, విశిష్ట అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మహోన్నతమైన భారత రాజ్యాంగాన్ని రచించి అందించిన గొప్ప వ్యక్తి మానవతావాది పేదవాడి గొంతుక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి



ఒక్కరూ దృడ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు, ఆయన రచనల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో భారత దేశ చరిత్రలో పెను విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిన అంబేద్కర్ అందరివారు అని అన్నారు.విశిష్ట అతిథి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారు పనిచేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ దామాషా ప్రకారం వారి వారికి రిజర్వేషన్లను కేటాయించడం జరిగిందని అన్నారు తద్వారా ఎవరికి అన్యాయం జరగకుండా ఉంటుందని తెలిపారు, గతంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేశాయని తెలిపారు.బహుజనులు అందరూ సమిష్టిగా ఉండి విద్య ఉపాధి వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు స్థలం కేటాయించాలని సూచించారు.అనంతరం కులాంతర వివాహాలు చేసుకున్న భాగ్యశ్రీ, రాజేశ్వరి, స్వాతి, జ్యోతి దంపతులకు 2 లక్షల 50 వేల చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి, గద్దె రామనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్ బృందాలు బహుజన, అంబేద్కర్పై పాటలు పాడారు, బి .ఆర్ అంబేద్కర్ బర్త్ డే కేక్ కట్ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, ఎస్ డబ్ల్యు ఓ శివ భాస్కర్, డీఎస్పీ తిరుపతిరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్,కామా సంజీవరావు, పిల్లి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పరికి పండ్ల అశోక్, గుగ్గిళ్ళ పిరయ్య, కొండ్ర ఎల్లయ్య, తప్పెట్ల వీరన్న, సామేలు, దుడ్డేల రామ్మూర్తి, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేందర్, రామకృష్ణ, మంద శశి, బొడ్డు పెల్లి ఉపేందర్, మందుల రఘు, పడిశాల వెంకన్న, చిరంజీవి, పట్ల మధు, సోమారపు వీరస్వామి, ఆంగోతు చందూలాల్, బోడ లక్ష్మణ్ నాయక్, రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, బానోతు హుస్సేన్ నాయక్, నాసర్, భీమా నాయక్, చిత్తాల సోమన్న, విజయలక్ష్మి, మీసాల సురేష్, చిట్టి మల్ల మహేష్, సురేష్, డాక్టర్ వివేక్, సిహెచ్ రాధా, పులి శ్రీను, మందుల మహేందర్, మునిగంటి వెంకన్న, కుర్ర మహేష్, యశోద భాస్కర్, మదన్ గోపాల్ లోయ, జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నరు.

## సర్వతో ముఖాభివృద్ధి కి ఆధ్యుడు బాబా సాహెబ్

అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో

విద్యుత్ శాఖ 1104 యూనియన్ రీజియన్ అధ్యక్షుడు పడిగెం యాదగిరి

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 14 :** అన్ని రంగాల వర్గాల సర్వతో ముఖాభివృద్ధి కి ఆధ్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని విద్యుత్ శాఖ 1104 యూనియన్ రీజియన్ అధ్యక్షులు పడిగేం యాదగిరి కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా పట్టణంలోని 12 వ వార్డు పగిడిపల్లి లో ,మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ జిల్లా ఎస్ ఇ సుధీర్ బాబు ,ఎం ఆర్ టి, డిఇ భాస్కర్ రెడ్డి, దళిత నాయకులు దొంత సత్యం, కుశంగల రాజు, కంచి మల్లయ్య లు మాట్లాడుతూ,తాడిత ,పీడిత అట్టడుగు బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అన్నారు.కర్షక కార్మిక ఉద్యోగ మహిళ హక్కుల కోసం నిరంతరం శ్రమించి వారి అభ్యున్నతికి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిది అన్నారు స్థానికంగా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు పడిగెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి ఉదయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శులు నోముల ఆంజనేయులు,. పడిగెం ఆంజనేయులు,కోశాధికారి నోముల బిక్షపతి పడిగం సంతోష్ ,సహాయ



కార్యదర్శులు ఆకుల పాండు, నోముల మల్లేష్, పాడిశెట్టి సాయి కృష్ణ ,కార్యవర్గ సభ్యులు ఆకుల నర్సింగరావు, జంగిటి రవీందర్, పడిగెం అవినాష్, పడిగం వేణు, నోముల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ సంగారెడ్డి జిల్లా :** జోగిపేట పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనీ అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అంబేద్కర్ గారు కృషి చేశారు. %ాజ,ాు,దీజ%, మైనార్టీ లకు రిజర్వేషన్ల రూప కల్పనలో కీలక భూమిక పోషించింది అంబేద్కర్ గారు ప్రపంచం లోని అత్యున్నత రాజ్యాంగ రచన చేసి భారత రాజ్యాంగ నిర్మాత గా పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి విశ్వ మానవుడు అంబేద్కర్ ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలి.అయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు కేసీఆర్ ఇచ్చిన ఘనత కేసిఆర్ దేనని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు 12 లక్షలు కాదు 12 రూపాయలు కూడా ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే క్రాంతి అన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తాదని ఎవరు అధైర్య పడకుండా అందరూ ఐకమతంతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామ గౌడ్, మాజీ చైర్మన్ డి బి నాగభూషణం %దీ=ూ% నాయకులు చాపల వెంకటేశం సార శ్రీధర్, పత్తి వీరేశం, మాణిక్ రెడ్డి, హరినారయణ.

## అంబేద్కర్ జయంతి నాడే వాక్ స్వాతంత్రాన్ని దుర్వినియోగం చేస్తున్న మోడీ

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 14 :** అంబేద్కర్ జయంతి రోజుననే వాక్ స్వాతంత్రాన్ని దేశ ప్రధాని మోదీ దుర్వినియోగం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ సంక్షేమానికి ఏ రాష్ట్రంలో ఎంత ఖర్చు చేశారో ,మోడీ చెప్పాల్సిన అవసరం ఉంది అని డిమాండ్ చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పై జరుగుతున్న అవాస్తవ ప్రచారం గురించి ,మోడీ కి తెలియనట్లు ఉంది అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.కంచె గచ్చిబౌలి భూమి వివాదం సుప్రీం కోర్టులో ఉంది అని ప్రధానమంత్రి వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్ సర్కార్ పై మాట్లాడడం సరి అయింది కాదు అన్నారు.ఏ ఐ మార్ఫింగ్ ఫోటోలకు ప్రధాని మోడీ నమ్మినట్లు ఉన్నారు అని , అందుకే అలా మాట్లాడుతున్నారని, అవాస్తవాలను, వాస్తవాలు గా చూడటం సరి అయింది కాదన్నారు.ప్రధాని కార్యాలయంలో ఉన్న అధికారులు ,తెలంగాణ కు వచ్చి ప్రభుత్వం పథకాలకు ఎంత ఖర్చు చేస్తుంది అన్న సమాచారం తెలుసుకొని వెళ్లాలి అని సూచించారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ఖర్చులలో బిజెపి పాలిత ప్రాంతంలో సగం ఖర్చు చేయడం లేదని, మోడీకి కాంగ్రెస్ ప్రభుత్వాల భయం పట్టుకుంది అన్నారు.ఓ బి సి అని చెప్పుకునే మోదీ ఇప్పటి వరకు బీసీ కుల గణన పై స్పందించలేదు అని ఏ రాష్ట్రంలో ఎంత సంక్షేమానికి ఖర్చు చేశారో మోడీ చెప్పాల్సిన అవసరం ఉంది ఉన్నారు.

## దిలాల్ పూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్ద గిరి ప్రదక్షణ



**తెలంగాణ సేన న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేసిన గ్రామస్థులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, దిలాల్ పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎంతో మహిమాన్విత దేవాలయం అని, భక్తుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తే పుణ్యం లభిస్తుందని, అరుణాచల ఆలయం అంత ప్రసిద్ధి చెందిన పురాతన లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని ప్రతి ఒక్కరూ దర్శించుకుని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, రఘుపతి రెడ్డి, అత్తెల్లి రాజేశం అత్తెల్లి శ్రీనివాస్, అత్తెల్లి బాలేష్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి,వెంకటరెడ్డి, అమృత రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, భరత్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మేధావి జయంతి వేడుకలు



**ముధోల్: ఏప్రిల్ 14 తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ :మండల కేంద్రమైన ముధోల్ లో సోమవారం బుద్ధనగర్, నాగార్జున నగర్, యశ్వంత్ నగర్. ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఐబీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముధోల్ సిఐ మల్లేష్, ఎస్సై సంజీవ్, వివిధ రాజకీయ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యుదయం కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అని కొనియాడారు.ఏ ఒక్క వర్గ ప్రజల కొరకు కాకుండా అందరి జీవితాలు బాగు కోసం అహర్నిశలు శ్రమించిన దైవస్వరూపుడన్నారు.అన్ని వర్గాలు ఏకతాటిపై నడుస్తున్నాయంటే వారు చేసిన కృషియేనని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి ఆలోచన విధానాన్ని ఆచరణలో అమలు పరిచినట్లయితే ఆ మహనీయుని ఆశయాలను సాధించినట్లేనని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా చేపట్టబోయే ర్యాలీ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది.ర్యాలీ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లొ బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్. డాక్టర్ ప్రసాద్.మురళి గౌడ్. పవన్.సునీల్. విజయ్ దళిత నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కీర్గుల్ కె గ్రామపంచాయతీలో అధికారులేకరువు

విడిసి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి




**బాసర :తెలంగాణ సేనన్యూస్. ఏప్రిల్ 14 :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి విడిసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు గ్రామపం చాయతీలో జరిగే అంబేద్కర్ జయంతి గ్రామపంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో పరిశుద్ధ కార్మికులు గ్రామ ాపంచాయతీలో చిత్రపటాన్ని పెట్టి గ్రామ వి డి సి పెద్దలతో చిత్రపటాని పూలమాలలు వేసి నివాళి అర్పించారు గ్రామపంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో గ్రామస్తులు వాపోయారు ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లాలని గ్రామస్తులు వెల్లడించారు.

## దిలాల్ పూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్ద గిరి ప్రదక్షణ



**తెలంగాణ సేన న్యూస్**సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దిలాల్ పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేసిన గ్రామస్థులు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మాట్లాడుతూ దిలాల్ పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎంతో మహిమాన్విత దేవాలయం అని, భక్తుల ఇలవేల్పు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ గిరి ప్రదక్షణ చేస్తే పుణ్యం లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, రఘుపతి రెడ్డి, అత్తెల్లి రాజేశం అత్తెల్లి శ్రీనివాస్, అత్తెల్లి బాలేష్, వెంకటేష్, వెంకటరెడ్డి, అమృత రెడ్డి, రాజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తెలంగాణ సేన న్యూస్ :** డాక్టర్ బీ.ఆర్ .అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా వర్గల్ మండల్ శాఖారం గ్రామంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి,తూప్రాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి,గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి వర్గల్ మండల్ కాంగ్రెస్ నాయకులు కారోబార్ యాదగిరి,ధనరాజ్,పంగ యాదగిరి,సత్తయ్య,రాజు,యాదగిరి ,యువజన కాంగ్రెస్ నాయకులు నందకుమార్,సాయి కుమార్,నవీన్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 134వ జయంతివేడుకలు

### సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు







**బాసర :తెలంగాణ సేనన్యూస్: ఏప్రిల్ 14 :** బాసర మండల కేంద్రంలో కీర్గుల్ కె గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వీడిసి పెద్దలు పూలమాల వేసి నివాళులు అర్పించారు సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అధ్యక్షుడు గైని బాబు. ఉపాధ్యక్షుడు. సందీప్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 134వ జయంతి పురస్కరించారు ఆయన మాట్లాడుతూ దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి. దర్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు నవభారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు.సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని అధ్యక్షుడు గైని బాబు అన్నారు . ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యువజన సంఘం నాయకులు. ప్రకాష్. శ్రీనివాస్. జై పోతన్న జై నవీన్ . జె అశోక్. మాజీ సర్పంచ్ గైని గౌతమ్. శ్రీకాంత్. గోవిండ్. చంద్రకాంత్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**శాలిగౌరారం ఏప్రిల్ 14,విశాలభారతి :** శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ సమీపం లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అవనిజ ఫౌండేషన్ ఛైర్మెన్ బట్ట సైదులు అన్నారు. బాలిశెట్టి గూడెం గ్రామానికి చెందిన బట్ట సైదులు అవని శ్రీ ఫౌండేషన్ ద్వారా చలివేంద్రం ను ఏర్పాటు చేసి బట్ట అవనిజ ప్రారంభించారు . కార్యక్రమంలో అవని శ్రీ ఫౌండేషన్ చైర్మన్ బట్ట సైదులు మాట్లాడుతూ ఎండ తీవ్రతలు ఎక్కువుగా ఉడటం వలన ప్రజలు అప్రమత్తంగ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోబట్ట సత్తమ్మ, బట్ట పెద్ద సైదులు, బట్ట చిన్న సైదులు,అన్నేబోయిన అనిల్, కోనేటి అఖిల్, అంకిరెడ్డి రాజేష్, కుంభం సందీప్,బట్ట అనిల్,బట్ట కిరణ్,బట్ట కరుణాకర్, బట్ట మోహన్,పట్టేటి కృష్ణం రాజు, వేముల భరత్,చిత్తలూరు సంతోష్ ,మొల్గురి సందీప్, నిమ్మల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలి బేరి రామచందర్ యాదవ్



**తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ బషీర్బాగ్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ బీసీ కమిషన్ చైర్మన్ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అవార్డుల మహోత్సవం బిసి ఐక్యవేదిక మరియు జేఏసీ చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్, కేంద్రం ప్రభుత్వం బిపి మండల్ బిందేశ్వర్ ప్రసాద్ గారికి భారతరత్న ఇవ్వాలని బేరి రామచందర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా బీపీ మండల్ యొక్క 40 సిపారస్లు పూర్తిగా అమలు చేయాలి అని అన్నారు పాఠ్యపుస్తకాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు బీపీ మండల్ చరిత్ర నేటి తరానికి బీసీలంతా ఏకం కావాలి మేమెంతో మాకంత దేశంలో దామాస పద్ధతిన ఫలాలు అందరికీ అందాలి గ్రామ గ్రామాన వాడవాడలా బీపీ మండల్ విగ్రహాలు స్థాపించాలి రాబోయేది బీసీల రాజ్యాధికారం భేరి రామచంద్ర యాదవ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ యాదవ రాజ్యాధికార సాధన సమితి అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో బిపి మండల్ జ్ఞాపకార్థం అవార్డుల మహోత్సవం ఘనంగా చేయడం జరిగింది. ముఖ్య :అతిథులుగా బిందేశ్వర్ ప్రసాద్ మండల్ మనవడు శ్రీ సూరజ్ కుమార్ మండల్ యాదవ్ ఆర్ కృష్ణయ్య బీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రివర్యుల.

## ఉప్పల శ్రీనివాస్ గుప్త ను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



**తెలంగాణ సేన న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ను మర్యాద పూర్వకంగా కలిసిన అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాద పూర్వకంగా కలిసి ఆలేరు మండలంలోని తూర్పు గూడెం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో చైత్ర పౌర్ణమి రోజున, లోక కల్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిషేక లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని, అన్నారు, అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయమని ప్రజలను భక్తి మార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభిందనీయం అని అన్నారు,ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, సినీ నిర్మాత సామా శ్రీధర్,నేతి శ్రీనివాస్, ఎన్ సీ సంతోష్,కొమరవెల్లి ప్రవీణ్, గాలయ్య, గందే సంతోష్,రాము తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**కొత్తగూడ తెలంగాణ సేన :** నవభారత భారత రాజ్యాంగం నిర్మాత , భారతరత్న, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు మీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, చల్ల నారాయణరెడ్డి, సుంకర బోయిన మొగిలి,లావణ్య వెంకన్న, బానొథ్ రూప్ సింగ్, కారోజు రమేష్,బిట్ల శ్రీనివాస్, బొల్లు రమేష్, హలవత్ సురేష్. ప్రశాంత్ యాదవ్, వల్లపు రంజిత్, బోయినేని ప్రశాంత్ రెడ్డి, వెలుదండి వేణు, కే దాసు ప్రసాద్, చెన్నూరి మహేందర్, ఉపేంద్ర చారి, యాదగిరి కిరణ్, తదితరులు ఘన నివాళులర్పించారు.

## భారత రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్బంగా పూల మాల వేసి నివాళులు అర్పించిన పట్టణ బిఆర్ఎస్ నాయకులు



**నర్సంపేట తెలంగాణ సేన :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెనుముద్దల శ్రీధర్ రెడ్డి ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పట్టణ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్స్ మండల శ్రీనివాస్, దార్ల రమాదేవి, దేవోజు సదానందం, గందే చంద్రమౌళి, పెండెం వేంకటేశ్వర్లు, మంద ప్రసాద్ , పట్టణ సహాయ కార్యదర్శి రావుల సతీష్, మద్దెల సాంబయ్య, పెండ్యాల యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షులు పుల్లురి స్వామి, పట్టణ నాయకులు, అప్పాల సుదర్శన్, చుక్క అనిల్, ఆబోతు రాజు,పైసా ప్రవీణ్, బీరం నాగిరెడ్డి,సువర్ణపాక జగ్గారావు, దుగ్గి రాజు, %దీ=ాం% పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, నల్ల రవీందర్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయునికి నివాళులు అర్పించను ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నా లినేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం లోని అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ గారు ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి



**హన్మకొండ తెలంగాణ సేన :** అంబేద్కర్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభాస్థలి వద్ద ఆ మహనీయుని చిత్రపటానికి బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

## అంబేద్కర్ కు ఘన నివాళి



**మైలర్ దేవ్ పల్లి, తెలంగాణ సేన న్యూస్ :** బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక టి ఎస్ డి ఆర్ అధ్వర్యంలో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు బాబుల్ రెడ్డి నగర్ మైలార్దేవ్ పల్లి లో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జ్యోత్స్న టీడీపీ నేషనల్ స్పోక్ పర్సన్ జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ కోసం డాక్టర్ అంబేద్కర్ కొన్ని చట్టాలు తీసుకొచ్చారని వివరించారు ఇంకా %వీణ% అన్వర్ టీడీపీ నేతలు పాల్గొన్నారు ఇంకా బి సి, ఎస్ , ఎస్ టి తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కె హరినాథ్ %+/ం% మాలతి వైస్ ప్రెసిడెంట్, గ్రేటర్ మహిళ ప్రెసిడెంట్ రజిని వైస్ ప్రెసిడెంట్ ఉమిత వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రాజేంద్రనగర్ మండల ప్రెసిడెంట్ మాధవి, చంద్రయనగుట్ట ప్రెసిడెంట్ పి కృష్ణ, ఇంకా మహిళలు కలిసి ఘనంగా అంబేద్కర్ జయంతి జరిపించారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ సంగారెడ్డి జిల్లా :** జోగిపేట పట్టణంలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలోనీ అణగారిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అంబేద్కర్ గారు కృషి చేశారు. %ాజ,ా,దీజ%, మైనార్టీ లకు రిజర్వేషన్ల రూప కల్పనలో కీలక భూమిక పోషించింది అంబేద్కర్ గారు ప్రపంచం లోని అత్యున్నత రాజ్యాంగ రచన చేసి భారత రాజ్యాంగ నిర్మాత గా పేరు తెచ్చుకున్న మహోన్నత వ్యక్తి విశ్వ మానవుడు అంబేద్కర్ ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలి.అయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత బంధు కేసీఆర్ ఇచ్చిన ఘనత కేసిఆర్ దేనని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు 12 లక్షలు కాదు 12 రూపాయలు కూడా ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే క్రాంతి అన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తాదని ఎవరు అధైర్య పడకుండా అందరూ ఐకమతంతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామ గౌడ్, మాజీ చైర్మన్ డి బి నాగభూషణం నాయకులు చాపల వెంకటేశం సార శ్రీధర్, పత్తి వీరేశం, మాణిక్ రెడ్డి, హరినారయణ.

## డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పీర్జాదిగూడలో చలివేంద్రం ప్రారంభం



**ఉప్పల్, తెలంగాణ సేన న్యూస్ :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ బస్టాప్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని అడాల కుటుంబ సభ్యులు అడాల నరసింహ గారు, అడాల రఘునాథ్ గారు, అడాల అమర్ నాథ్ గారు, అడాల చిరంజీవి గారు మరియు అడాల తేజ సమర్పణ భావంతో ఏర్పాటు చేశారు. వేసవి ఉష్ణతను దృష్టిలో ఉంచుకొని, స్థానిక ప్రజలకు శీతల పానీయం అందించేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయబడింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ తింగతుర్తి రవి గారు హాజరయ్యారు.అలాగే, మాజీ మేయర్ కుర్ర శివ గారు, యాసారాం మహేష్ గారు, బోడిగే కృష్ణ గారు, ఎన్.ఎన్. దుర్గ గారు, పవన్ గారు, శ్రీనివాస్ గారు,శ్రీలత గారు, కపిల్, మజార్, నాగరాజు గారు, నందిత, మధు, యూత్ కాంగ్రెస్ నాయకులు అజయ్, బొడిగె ఉదయరాజ్, సాయి, విక్రమ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని మరింత ఘనతతో మలిచారు.అతిథులందరూ డా. బి.ఆర్. అంబేద్కర్ గరికి పూలమాలలు వేసి, ఆయనకు నివాళులర్పించారు. అనంతరం, ఆయన జీవిత విశేషాలు, సమానత్వం కోసం చేసిన పోరాటం, రాజ్యాంగ రచనలో ఆయన పాత్రపై ప్రసంగిస్తూ ఆయన సిద్ధాంతాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం స్థానిక ప్రజల నుండి మంచి స్పందనను పొందింది. వేసవి కాలంలో దాహార్తిని తీర్చే ఈ చలివేంద్రం ఎంతో మందికి ఉపశమనంగా నిలవనుంది.


# దేశం గుర్తించని హీరో రిచారియా




డాక్టర్ రాధేలాల్ హరేలాల్ రిచారియా.. చాలామందికి పరిచయం లేని పేరిది. దేశీయ విత్తన వారసత్వానికి దృఢమైన రక్షకుడిగా నిలబడిన ఆయన ఇప్పటికీ అగ్రికల్చర్ యూనివర్సిటీలు, ఆ రంగంలోని శాస్త్రవేత్తలకు అపరిచితుడే. వివిధ పంటలపై ముఖ్యంగా వరిపై విస్తృత పరిశోధనలు చేసిన రిచారియా గురించి ఏ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పాఠ్యాంశంలోనూ ఆయన కనిపించకపోవడం విషాదం.

రిచారియా 1990లో మధ్యప్రదేశ్‌లోని హెూషంగాబాద్ జిల్లా, నందన్‌వర గ్రామంలో జన్మించారు. తండ్రి స్థానిక పాఠశాలలో హెడ్మాస్టర్‌గా, పోస్ట్‌మాస్టర్‌గానూ పనిచేశారు. తండ్రితో కలిసి పొలానికి వెళ్లినప్పుడే ఆయనకు వ్యవసాయం ఒంటబట్టింది. తమకున్న చిన్న కమతంలోనే వివిధ రకాల కూరగాయలపై ప్రయోగాలు చేసేవారు. పొరుగునే ఉన్న గిరిజన గ్రామాల్లో అరుదైన వ్యవసాయ మొక్కలు గుర్తించేవారు. నాగ్‌పూర్‌లో బాటనీలో ఎంఎస్సీ పూర్తిచేశాక ఇంగ్లండ్‌లో పీహెచ్‌డీ చేయాలని అనుకునేవారు. పరిశోధనలు రైతులకు ఉపయోగపడితేనే అవి విజయం సాధించినట్టు అని చెప్పే కేంబ్రిడ్జి యూనివర్సిటీలోని ప్రొఫెసర్ పీఎస్ హడ్సన్‌ను కలవాలని కలలు కనేవారు. 1931లో నాగ్‌పూర్‌లోని ఓ కంపెనీలో ఆయిల్‌సీడ్ నిపుణుడిగా ప్రారంభమైన ఆయన జీవితంలో ఎన్నో ప్రయోగాలకు బీజం పడింది అక్కడే. 1942లో మహాత్మాగాంధీని సైతం ఆశ్చర్యపరుస్తూ అవిసె గింజల కాండాల నుంచి మొత్తని నారను తీయడంలో రిచారియా విజయం సాధించారు. ఆ సమయంలో ఆయన బీహార్‌లోని సబౌర్ అగ్రికల్చర్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌తో కలిసి పనిచేస్తూ ఈ విజయం సాధించారు. అప్పట్లో మన దేశం విదేశాల నుంచి నారను దిగుమతి చేసుకునేది. రిచారియా ప్రయోగం తర్వాత నారను దిగుమతి చేసుకోవడం మాని ఇక్కడే తయారుచేసుకోవాలని బీహార్ చరఖా సంఘాన్ని గాంధీ కోరారు. 1959 నుంచి 1966 వరకు కటక్‌లోని సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఆర్‌ఆర్‌ఐ) డైరెక్టర్‌గా, 1971 నుంచి 1978 వరకు మధ్యప్రదేశ్ వరి పరిశోధనా సంస్థ (ఎంపీఆర్‌ఆర్‌ఐ) డైరెక్టర్‌గా రిచారియా పనిచేశారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగానూ వ్యవహరించారు. కటక్‌లో పనిచేస్తున్నప్పుడు తెగుళ్ల నిరోధకతను కలిగే జపోనికా సంప్రదాయ వరి టైచుంగ్ నేటివ్ వన్ (టీఎన్‌ఐ) నుంచి కొన్ని రకాల వంగడాలను ఎంచుకుని పరిశోధనలు చేశారు. 1942లో వరి క్లోనింగ్‌పైనా దృష్టిసారించారు. ఇది దిగుబడిని అసాధారణంగా పెంచడమే కాకుండా విత్తనాలను ఆదా చేసింది. సాధారణ మార్పిడి మొక్కలతో పోల్చినప్పుడు దిగుబడిలో 17 నుంచి 61 శాతం పెరుగుల కనిపించింది. అంతేకాదు, ఇవి తెగుళ్లు, వ్యాధుల నుంచి తమను తాము రక్షించుకోగలవు కూడా. 1962లో రిచారియా పరిశోధన వ్యాసం ప్రముఖ సైన్స్ జర్నల్ 'నేచర్'లో ప్రచురితమైంది. ఆ తర్వాత అది 1963లో అంతర్జాతీయ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఐఆర్‌ఆర్‌ఐ)కి ప్రమోట్ అయింది. సీఆర్‌ఆర్‌ఐ ప్రపంచంలోనే అత్యుత్తమ వరి పరిశోధన కేంద్రం అవుతుందని రిచారియా విశ్వసించేవారు. అయితే, అంతర్జాతీయ సమాజం మాత్రం జపోనికా క్రాసెస్‌పైనే సీఆర్‌ఆర్‌ఐ పనిచేయాలని ఒత్తిడి తీసుకురావడంతో కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నారు. జపోనికా వంగడాల్లో భారత్‌కు తెలియని టుంగ్రో వైరస్ వంటి తెగుళ్లు ఉన్నాయని, జపోనికా వరి భారత్‌లోకి ప్రవేశిస్తే దేశం మొత్తం ఈ తెగుళ్లు విస్తరిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఊహించినట్టే ఇప్పుడు అదే జరుగుతున్నది. వ్యవసాయ రంగంలో అనేక పరిశోధనలతో దేశంలోనే ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తగా గుర్తింపు తెచ్చుకున్న రిచారియాను సీఆర్‌ఆర్‌ఐ డైరెక్టర్ పదవి నుంచి ప్రభుత్వం తొలగించి అవమానించారు. ఆయన అధికారిక నివాసానికి నీటి, విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు. దీంతో ఆయన ఒరిస్సా హైకోర్టుకెళ్లి విజయం సాధించారు. కోర్టు తీర్పుతో ఆయన కార్యాలయానికి వెళ్తే తాళం వేసి కనిపించింది. అందులోని ఆయన రీసెర్చ్ పేపర్లను అధికారులు తీసుకెళ్లినట్టు గుర్తించారు. 1971లో రాయ్‌పూర్‌లోని మధ్యప్రదేశ్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎంపీఆర్‌ఆర్‌ఐ)లో డైరెక్టర్‌గా చేరారు రిచారియా. మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి అగ్రికల్చర్ కన్సల్టెంట్‌గానూ పనిచేశారు. 1976లో మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ప్రపంచబ్యాంకు రూ. 4 లక్షల రుణం ఇచ్చి ఎంపీఆర్‌ఆర్‌ఐని జబల్‌పూర్‌లోని జవహర్‌లాల్ కృషి విద్యాలయలో విలీనం చేయాలని కోరింది. ఇది ఆశాజనకమైన, అధిక దిగుబడినిచ్చే దేశీయ రకాలను ప్రాచుర్యంలోకి తేవాలన్న రిచారియా ప్రయత్నానికి గండికొట్టింది. 1971-1976 మధ్య రిచారియా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 17 వేల రకాల దేశీయ వరిని సేకరించారు. 967 రకాలను ట్రయల్స్ కోసం 17 జిల్లాలకు పంపించారు. వీటిలో స్వల్ప కాలంలో చేతికి వచ్చే అరోమాటిక్ రైస్, కోర్స్, ఫైన్ వంటి 237 రకాలు వంగడాలు కూడా ఉన్నాయి. సబౌర్‌లోని బీహార్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఉన్నప్పుడు 'రాటూనింగ్' అనే వరి రకాన్ని గుర్తించారు. రాటూనింగ్ అనేది ఒక వ్యవసాయ పద్ధతి. కోత తర్వాత మొక్క పైభాగాన్ని కత్తిరించడం ద్వారా కొత్త పెరుగుదలకు ఇది బాటలు వస్తుంది. అలాగే, 44 క్లస్టర్ వరి రకాలను సేకరించారు. వీటిని ఇతర బియ్యంతో సులభంగా సంక్రమణం చేయవచ్చు. క్యాన్సర్ నివారణ మూలకాలతో కూడిన 22 రకాల పర్పుల్ లీఫ్ వరి రకాలను కూడా రిచారియా గుర్తించారు. దేశంలో వరి ఉత్పత్తిని పెంచాలని 1983లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ రిచారియాను కోరారు. 1996లో ఆయన చనిపోయే వరకు 2 వేల సంప్రదాయ వరి రకాలపై పనిచేశారు. ఇంత చేసినా ఆయన కెరీర్‌పై సైన్స్ పాలిటిక్స్ తీవ్ర ప్రభావం చూపించాయని చాలామంది నమ్ముతారు. ఇప్పటికీ ఆయన వేల రకాల దేశీయ వరి వంగడాల్లో బతికే ఉన్నారు. దేశంలో పలు చోట్ల అవి ఇంకా ప్రజల ఆకలి తీరుస్తూనే ఉన్నాయి.

# క్విక్ కామర్స్ మేలా? కీడా?





‘సరుకులు కావాలి మార్కెట్‌కి ఎప్పుడు వెళ్తారు’ గోపాలం భార్య పదోసారి అడిగింది. గోపాలం మాత్రం మూడు రోజుల నుంచీ ‘ఇదిగో తెస్తా, అదిగో వెళ్తా’ అంటూ మాట దాటేస్తున్నాడు. ఇంట్లో ఒక్కొక్కటిగా అయిపోతున్న కందిపప్పు, చక్కెర కోసం గోపాలం కొడుకు గ్లాసు పట్టుకుని పక్కింటికీ ఎదురింటికీ తిరుగుతున్నాడు. ఇలాంటి సందర్భాలన్నీ ఇప్పుడు కథల్లో చదువుకోవాల్సిందే! ఇప్పటి పరిస్థితులు వేరు. ఇంట్లో ఏం నిండుకున్నా సరే పది నిమిషాల్లోనే వాటిని అందించే సేవలు అందుబాటులోకి వచ్చేశాయి. అవి కూడా అత్యుత్తమ నాణ్యతతో, తక్కువ ధరలో! క్విక్ కామర్స్ పేరుతో విస్తరిస్తున్న ఈ సేవలు ఓ దశాబ్ద కాలం నుంచే అందుబాటులోకి వచ్చాయి. కానీ, వాటిని ప్రజలు అంతగా ఆదరించలేదు. నిరంతరం గిరాకీ లేకపోతే కానీ గిట్టుబాటు ఉండని ఆ రంగంలో చాలా కంపెనీలు తీవ్ర నష్టాలను చవిచూశాయి. కానీ, కొవిడ్ రాకతో బండ్లు ఓడలయ్యాయి. ఇంటి నుంచి కదల్లేని పరిస్థితిలో అందరూ ఆన్‌లైన్ సేవలను ఉపయోగించుకున్నారు. నట్టింట్లో సినిమాల నుంచి వంటింటి భోజనం వరకూ ఇంటి బాధ్యతలన్నీ ఆన్‌లైన్ కంపెనీలు తీసుకున్నాయి. అది కాస్తా ఇప్పుడు అలవాటుగా మారింది. కానీ, ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. ఈ క్విక్ కామర్స్ వల్ల మన జీవనశైలి ఎలా మారబోతున్నది. వీటితో అవసరమైన వస్తువులు అందుబాటులోకి రావడంసరే ఆర్థిక రంగం నుంచి సామాజిక బంధాల వరకూ వీటి ప్రభావం ఎలా ఉండబోతున్నది? వీటి దెబ్బకు కిరాణా షాపులు మూతబడిపోతాయా? ఆర్డర్ చేసిన గంట లోపలే డెలివరీ. రోజువారీ అవసరాలకు కావాల్సిన సరుకులు ఏవైనా తెప్పించుకునే సౌలభ్యం. ఇంట్లోంచి తెప్పించుకున్నా ఎక్కువ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేకపోవడం ఇదే క్విక్ కామర్స్! దీన్ని కొనుగోలు రంగంలో మూడో తరంగా భావిస్తున్నారు. మొదటి తరంలో ఎవరికి కావాల్సిన వస్తువులు వారే తెచ్చుకునేవారు. ఇంట్లో కావాల్సిన వస్తువులన్నీ దొరికేలా ఏదన్నా సూపర్ మార్కెట్‌కి వెళ్లడం%ౌ% అక్కడ నచ్చినవి, కావల్సినవి తీసుకోవడం ఇది తొలి తరం కొనుగోలు. ఇక రెండో తరంలో, ఏదన్నా కంపెనీ వినియోగదారుడి దగ్గర ఆర్డర్ తీసుకుని ఒక రెండుమూడు రోజులలో తను కోరిన సరుకులను అందించేవాళ్లు. మొదటి రెండు తరాల్లోనూ వినియోగదారులను ఆకర్షించేందుకు డిస్కౌంట్లు బాగా ఉపయోగపడ్డాయి. డీమార్ట్ దగ్గర నుంచి ఫ్లిప్‌కార్ట్ వరకూ విజయవంతం అయ్యింది ఇక్కడే. ఇక మూడో తరానికి వచ్చేసరికి వేగానిదే ప్రాధాన్యం. ఇందులో దొరికే వస్తువులు, రాయితీలు తక్కువగానే ఉంటాయి కానీ ఎంత త్వరగా వస్తుందనేదే ఎంపికను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ క్విక్ కామర్స్ సంస్థలు వచ్చిన మొదట్లో వస్తువును అందించేందుకు 90 నిమిషాలు పడితే దాన్ని రానురానూ పది నిమిషాలకు తగ్గించాల్సి వచ్చింది. ఇంతకీ వీటి ప్రభావం ఏమిటి? పనిలో తీరుతెన్నులెలా ఉన్నాయి? లాభనష్టాల సంగతేంటి? చూద్దాం రండి!

### కిరాణాలకు రణమే!

‘అప్పిచ్చువాడు వైద్యుడు’ అన్న పదబంధం సామెతగా బలపడిపోయింది కానీ, అప్పిచ్చువాడు, వైద్యుడు, పారే నది లేని ఊరికి వెళ్లొద్దు అని సుమతీ శతకం. ఇందులో అప్పిచ్చు షావుకారు మరెవరో కాదు.. ఆ ఊరి కిరాణ కొట్టు యజమానే! కొన్ని వందల ఏళ్లుగా ఊళ్లోని కిరాణా దుకాణాలే, ఇంటి అవసరాలను ఆదుకుంటూ వస్తున్నాయి. ఊహ తెలిసినప్పటి నుంచీ అలవాటయ్యే కిరాణా, కేవలం కొట్టు మాత్రమే కాదు. తర్వాత నెలలో బిల్లు చెల్లించే క్రెడిట్ కార్డు, అవసరంలో అప్పిచ్చి ఆదుకునే ఆప్తమిత్రుడు, ఇంటిల్లిపాదీ మంచిచెడులను పరామర్శించే శ్రేయోభిలాషి. కొవిడ్ సమయంలో పెద్దపెద్ద సూపర్ మార్కెట్లు మూతపడితే ఆదుకున్నది ఆ కిరాణాలే. కానీ, అవే ఇప్పుడు అంపశయ్య మీద ఉన్నాయి. %ూ×జూణఖీ% సంస్థ ప్రకారం గడిచిన సంవత్సరంలో రెండు లక్షల కిరాణా దుకాణాలు మూతపడ్డాయి. వీటిలో దాదాపు సగం పెద్ద నగరాలకు చెందినవే. క్విక్ కామర్స్ అందుబాటులోకి రావడమే ఈ పరిణామానికి కారణం. వినియోగదారులు కిరాణా దుకాణాలకు వెళ్లడాన్ని సగానికి సగం తగ్గించేశారని మరో నివేదిక చెబుతోంది. సాధారణంగా దీపావళికి కొట్లన్నీ కిటికిటలాడిపోతాయి. కానీ ఈసారి మాత్రం చీకట్లు రాజ్యమేలాయి. అదే సమయంలో క్విక్ కామర్స్ సేవలు గతంతో పోలిస్తే ఏకంగా 250 శాతం ఎక్కువ అమ్మకాలను నమోదు చేశాయి.

### ఎదుగుదలకు సాక్ష్యాలు!

మన దేశంలో వచ్చిన తొలి క్విక్ కామర్స్ సంస్థలలో ఒకటిగా గ్రోఫర్స్‌ని గుర్తిస్తారు. ముందు ఆన్‌లైన్‌లో సరుకులను అందించిన గ్రోఫర్స్, తర్వాత క్విక్ కామర్స్‌గా మారింది. ముందు 90 నిమిషాల్లో డెలివరీ అనే ప్రయోగాన్ని మొదలుపెట్టారు. అదేమంత లాభసాటి కాకపోవడంతో క్రమంగా పది నిమిషాలకు సమయాన్ని తగ్గించారు. అయినా కూడా నష్టాలు తప్పలేదు. ఏటికేడు వస్తున్న నష్టాలు భరించలేక చాలామంది ఉద్యోగులను సైతం తొలగించారు. ఎన్నో ఒడుదొడుకుల మధ్య ‘బ్లింకిట్’ అంటూ పేరు మార్చి జొమాటోకి అమ్మారు. ఇప్పుడా సంస్థ వేగం పుంజుకుంది. ఫుడ్ డెలివరీ యాప్‌గా స్విగ్గీ గురించి పరిచయం అవసరం లేదు. 2020లో ఇన్‌స్టామార్ట్ పేరుతో క్విక్ కామర్స్ మొదలుపెట్టిందీ సంస్థ. కేవలం రెండు నగరాల్లో మొదలైన ఇన్‌స్టామార్ట్ సేవలు ఇప్పుడు 40కి పైగా నగరాలకు విస్తరించాయి. సరుకుల నుంచి గృహోపకరణాల వరకూ దాదాపు 20 వేల రకాల సామగ్రి అందిస్తున్నది ఇన్‌స్టామార్ట్. వస్తువులను అందించే సమయాన్ని రోజురోజుకూ మెరుగుపరుచుకుంటూ ప్రస్తుతానికి సగటు డెలివరీ సమయాన్ని 13 నిమిషాలకు తగ్గించుకుంది. కొవిడ్ సమయంలో ఇంటి దగ్గరికే సేవలను అందించాల్సిన సందర్భం బలపడింది. దీన్ని ఉపయోగించుకుని 2021లో మొదలైన జెప్టో అనూహ్యమైన వృద్ధిని సొంతం చేసుకుంటున్నది. ఈ ఆగస్టు నాటికి ఈ కంపెనీ విలువ నాలుగు వేల కోట్లకు చేరుకుంది.

### నిరుద్యోగులకు వరమా శాపమా!

పది నిమిషాల్లో వస్తువును అందించడం వినియోగదారులకు వరమే కావచ్చు. కానీ, దాన్ని అందించేవారి మీద ఎలాంటి ఒత్తిడి ఉంటుందో ఊహించుకోవచ్చు? పట్టణాల్లో రద్దీ చాలా ఎక్కువ దాన్ని తట్టుకుని పది నిమిషాల్లో డెలివరీ చేయడం అంటే ప్రతీసారీ పోరాటమే. పోనీ అందుకు అందే పారితోషికం నగరంలోని జీవనవ్యయానికి సరిపోతుందా అంటే పెట్రోలు ఖర్చులు, బండి మీద పెట్టుబడి పోను మిగిలేది అరకొరే! అందుకే క్విక్ కామర్స్ సేవలను కొంతమంది ‘టెన్ మినిట్ మర్డర్’గా విమర్శిస్తారు. అటు వినియోగదారుడూ, ఇటు పెట్టుబడిదారుడూ సంతృప్తి పడుతున్న ఈ రంగంలో నష్టపోతున్నది కార్మికులే అన్నది మరికొందరి భావన. ‘మన జీవితంలో చాలా వస్తువుల కోసం రెండు నుంచి ఆరు గంటల వరకూ ఎదురుచూడటంలో తప్పులేదు. వాటిని కేవలం పది నిమిషాల్లో అందించే సేవల వల్ల శ్రామికుల మీద తీవ్ర ఒత్తిడి పడుతుంది’ అనే ట్వీట్ ఆమధ్య సంచలనంగా మారింది. ఆ అభిప్రాయాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్ర సైతం బలపరిచారు. ఇలాంటి పరిస్థితులున్నాయని తెలిసినా కూడా నిరుద్యోగలకు ఇదే అవకాశం మిగులుతున్నది. చదువుకు తగిన ఉద్యోగం దొరకక, చాలారోజులు నిరుద్యోగంతో విసిగి వేసారేవారికి ఇదే ఆఖరి ఆశగా మారుతున్నది. ప్రభుత్వ ఉద్యోగాలు తగ్గిపోవడం, చాలా ఉద్యోగాలను కృత్రిమ మేధ కబళించడం కూడా ఈ రంగం వైపు అడుగులు వేయిస్తున్నది. ఇలా ప్రత్యేకమైన పనివేళలు, వేతనం, సౌకర్యాలు లేకుండా పనిచేసే ఇలాంటి రంగాలలో ఉద్యోగులను ‘గిగ్ వర్కర్స్’ అంటారు. క్విక్ కామర్స్‌లో ఉండే గిగ్ వర్కర్స్‌కి మరిన్ని సమస్యలు ఉంటాయి. డెలివరీ సమయం ఎక్కువ ఉంటే వారి రేటింగ్ తగ్గుతుంది, ఒత్తిడి పెరుగుతుంది. పైగా కాలుష్యంలో తిరుగుతూ అనారోగ్యాల మధ్య ఎదురీదుతూ కూడా సంస్థల నుంచి ఎలాంటి సహకారం లభించదు. డెలివరీ చేస్తూ ప్రమాదానికి గురైనా, సమస్యలతో సెలవలు పెట్టినా సానుభూతి లభించదు సరికదా డ్యూటీ సరిగా చేయడం లేదనే చివాట్లు తప్పకపోవచ్చు. ఇక జీతానిది మరో ముఖ్యమైన సమస్య. నలభై వేల వరకూ, యాభై వేల వరకూ సంపాదించవచ్చని ఊరిస్తూ ఉద్యోగాలిచ్చే కంపెనీల్లో అందులో సగం రావడం కూడ గగనంగా మారుతున్నది. న్యూయార్క్ టైమ్స్ లాంటి పత్రికలు సైతం భారతీయ క్విక్ కామర్స్ రంగంలోని కార్మికుల కష్టాల గురించి కథనాలు రాశాయి. కానీ, వాటికి పరిష్కారాలు మాత్రం లభించే పరిస్థితులు లేవు. గిగ్ వర్కర్స్ అసంఘటిత కార్మిక రంగంలోకి వస్తారు కాబట్టి%ౌ% వారికంటూ సంఘాలు కానీ, సమాజం నుంచి మద్దతు కానీ శూన్యమే.

### లెక్కలేని లాభాలు!

మనకు ఇష్టమైన సరుకు, ఇష్టమైన బ్రాండ్‌లో దొరకాలి అంటే షాపుల వెంట తిరగాలి. కానీ, క్విక్ కామర్స్‌లో కొన్ని వేల వస్తువులను మన మొబైల్ స్క్రీన్ మీదే ఎంపిక చేసుకోవచ్చు. కొవిడ్ తర్వాత వినియోగదారుల తీరు మారింది. డెలాయిట్ ఇన్‌సైట్స్ ప్రచురించిన ఓ నివేదికలో 50 శాతం మంది వినియోగదారులు ఓ రూపాయి ఎక్కువ పెట్టయినా సరే, తమ ఇళ్ల దగ్గరకే వస్తువులు తెప్పించుకోవడాన్ని ఇష్టపడుతున్నారని తేలింది.




అకస్మాత్తుగా ఏదన్నా తినాలనిపిస్తుంది, లేదా ఇంటికి వచ్చిన స్నేహితుడికి బహుమతి ఇవ్వాలనిపిస్తుంది%ౌ% ఒకప్పుడు ఇలాంటి వాంఛలన్నీ ఆదిలోనే అణిగిపోయేవి. క్విక్ కామర్స్ వీటిని నిజం చేస్తున్నది. రోజంతా ఉరుకుల పరుగుల మధ్య ఇప్పుడు సమయం బంగారం అయిపోయింది. ఒక్క పది నిమిషాలు దొరికితే కుటుంబ సభ్యులతోనో, సినిమా చూస్తూనో గడపాలి అనిపిస్తున్నది. వెచ్చాల కోసం సమయం వెచ్చించాల్సిన అవసరం లేకుండా పోయింది. చాలా క్విక్ కామర్స్ సేవలు తెల్లవారి నుంచి మొదలై అర్ధరాత్రి వరకూ సాగుతాయి. బయటికి వెళ్లినా దొరకని వస్తువులు కూడా ఇవి అందిస్తున్నాయి. శ్రామిక దోపిడీ గురించి ఎన్ని ఆరోపణలు ఉన్నా కాస్తోకూస్తో ఉపాధిని అందిస్తున్నాయనే వాస్తవాన్ని ఒప్పుకోవాల్సిందే. నీతి ఆయోగ్ ప్రకారం ఇలాంటి రంగాల మీద ఆధారపడుతున్న శ్రామికుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. 2020-21లో ఆ సంఖ్య 77 లక్షలు ఉంటే, 2029-30 నాటికి రెండు కోట్లు దాటేయబోతున్నదని అంచనా! మనం ఏం ఆర్డర్ చేశాం, వాటిని ఎంత సేపటిలో తీసుకువస్తున్నారు, ఎంతవరకూ వచ్చాయి%ౌ% ఇలా అనుక్షణం ట్రాకింగ్ చేసే సౌలభ్యం ఉంటుంది.

### సమస్యలకీ తొందరే!

క్విక్ కామర్స్ సేవల వల్ల కేవలం కిరాణా కొట్లు మాత్రమే కాదు%ౌ% టోకు వ్యాపారస్తుల నుంచి సూపర్ మార్కెట్ల వరకూ అన్నిటికీ నష్టమే! వాటి వ్యాపారంలో గణనీయమైన నష్టాలు నమోదవుతున్నాయి. డీమార్ట్ లాంటి సంస్థలు కూడా నష్టాల బాట పట్టడం వెనుక ఈ సేవల ప్రభావమే కారణం. ఈ సంస్థలు నిలదొక్కుకోవాలంటే చాలా ఖర్చవుతుంది. పైగా పోటీ కూడా చాలా ఎక్కువగా ఉంది. ఆ నష్టాలను భరించేందుకు ఒక్కసారిగా కార్మికులను తొలగించడం, ప్రీమియం సేవల పేరుతో వినియోగదారుల మీద అదనపు భారం మోపడం, జీతభత్యాలలో కోత లాంటి పద్ధతులను పాటిస్తూ ఉంటాయి. ఒకోసారి అవి కూడా వికటించి దివాళా తీస్తాయి. లాంటి ఎన్నో సంస్థల వైఫల్యాలే ఇందుకు ఉదాహరణ. ఓ అంచనా ప్రకారం వచ్చే మూడేళ్లలో మన దేశంలో క్విక్ కామర్స్ సేవలను వినియోగించుకునేవారి సంఖ్య అయిదు కోట్లను దాటేస్తుంది. వీళ్లందరికీ వస్తువులను అందించడం అంటే కొన్ని కోట్లసార్లు డెలివరీ చేయడమే. దాని వల్ల కాలుష్యం పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ కావచ్చు. గిగ్ వర్కర్స్ విషయానికి వస్తే సమయం సందర్భం లేకుండా ప్రతీ నిమిషం సేవకు అందుబాటులో ఉండాలి. పండుగలకు సెలవులు కాదు కదా మరింతగా సేవ చేయాలి. ఇది యజమానులకు లాభసాటే కావచ్చు! కానీ, ఆ సంస్థలోని ప్రతి అంచెలో పనిచేసేవారికి మాత్రం కష్టమే! ఇప్పటికే నేటి తరంలో ఓపిక పట్టే గుణం తగ్గిపోతున్నదనీ, దాని వల్ల అసహనం పెరిగిపోతున్నదనీ మనస్తత్వ పరిశోధనలు నిరూపిస్తున్నాయి. పెరుగుతున్న నెట్ స్పీడ్ నుంచి క్విక్ కామర్స్ వరకూ ఈ మనస్తత్వాన్ని పెంచి పోషించేవే! ఓ వస్తువు కొనాలి అనుకున్న వెంటనే అది అందుబాటులో లేకపోతే క్రమంగా దాని పట్ల ఆసక్తి తగ్గుతుంది. ఖర్చు ఆగుతుంది. అలా కాకుండా కోరుకున్న వెంటనే కొనుక్కోగలిగితే జేబుకు చిల్లు ఖాయం. ఆన్‌లైన్ షాపింగ్ మొదలైనప్పటి నుంచీ ఇది అనుభవంలో ఉన్నదే! క్విక్ కామర్స్ వల్ల ఆ నష్టం మరింతగా పెరుగుతుంది.

లాభమో, నష్టమో క్విక్ కామర్స్ సేవలు లేని జీవితాలను ఇక మీదట ఊహించలేం. కానీ, దాని పరిణామం మన జీవనశైలి మీద, సమాజం మీద ఎలా ఉంటుందన్నది మన చేతిలోనే ఉంది. అవసరానికి మాత్రమే వాటిని వాడుకోగలిగితే మన జేబు మాత్రమే కాదు, మన మీద ఆధారపడిన చిన్న దుకాణాలను కూడా కాపాడుకోగలుగుతాం. అందులో మనం ఎంతవరకు విజయం సాధించగలం అన్నది కాలమే చెబుతుంది.

### ఆసక్తికరమైన గణాంకాలు...

1 క్రిసియం అనే సంస్థ నివేదిక ప్రకారం గత రెండేళ్లలోనే క్విక్ కామర్స్ అమ్మకాలలో 280 శాతం వృద్ధి కనిపించింది. 2029 నాటికి క్విక్ కామర్స్ వ్యాపారం ఏకంగా రూ.80 వేల కోట్లకు చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా.

2 స్టాటిస్టికా అనే గణాంక సంస్థ క్విక్ కామర్స్ సంస్థలు ఏటా 50 శాతం వృద్ధిని నమోదు చేస్తాయని చెబుతున్నది. ప్రస్తుతం దేశ జనాభాలో 1 శాతం కూడా ఈ సేవలను వినియోగించడం లేదనీ, రాబోయే కాలంలో 3.5 శాతం భారతీయులు వీటిని ఉపయోగించుకుంటారని లెక్కకట్టింది.

3 అనే సంస్థ సేకరించిన అభిప్రాయాలలో 80 శాతం మంది వినియోగదారులు తాము కొనుగోలులో సౌలభ్యానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. ఆ ఆశ ఫలితమే క్విక్ కామర్స్ పెరుగుదల.

4సాధారణంగా ఇలాంటి ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవడం పట్ల పెద్దలు అయిష్టత చూపిస్తారు. కానీ, ఆశ్చర్యం ఏమిటంటే క్విక్ కామర్స్‌ను వినియోగిస్తున్నవారిలో 19 శాతం మంది 60 ఏళ్లకు పైబడినవారేనట.

### డార్క్ స్టోర్స్!

ఒక ఉత్పత్తిని ఆర్డర్ చేసిన తర్వాత అంత త్వరగా దాన్ని ఎలా అందించగలుగుతున్నారు? అన్న ప్రశ్న సహజం. ఇందుకు జవాబు- డార్క్ స్టోర్స్! చిన్నపాటి రూం నుంచి సూపర్ మార్కెట్ అంత వైశాల్యం వరకూ%ౌ% క్విక్ కామర్స్ అందించే సంస్థలు ఎక్కడికక్కడ సరుకును సిద్ధంగా ఉంచుకుంటాయి. షాపులను తలపించే ఈ డార్క్ స్టోర్స్‌లో వినియోగదారులకు ప్రవేశం ఉండదు. ఆన్‌లైన్‌లో సరుకుల్ని అందించడమే వీటి లక్ష్యం. మనం ఓ వస్తువును ఆర్డర్ చేయగానే ఆ సమాచారం మన సమీపంలోని డార్క్ స్టోర్‌కి చేరుతుంది. ఆ వస్తువును ఎంపిక చేయడం నుంచి ప్యాక్ చేయడం వరకూ అన్నీ సెకన్ల వ్యవధిలోనే జరిగిపోతాయి. ఆ స్టోర్ బయట వేచి ఉండే డెలివరీ బాయ్, దాన్ని తీసుకుని బయల్దేరతాడు. జెప్టో వ్యవస్థాపకుడు ఆదిత్ మాటల్లో



చెప్పాలంటే ‘మా సరుకుల్ని అందించేందుకు సగటు దూరం కేవలం 1.8 కిలోమీటర్లు మాత్రమే. కాబట్టి పదినిమిషాల్లో గమ్యాన్ని చేరుకోవడం కష్టమేమీ కాదు. ఈ డార్క్ స్టోర్స్ వల్ల వాటిని అద్దెకు ఇచ్చే ఇళ్ల యజమానులకు కూడా లాభమే’ అంటారాయన!

### అన్ని సంస్థలదీ అదేబాట!

వినియోగదారులకు నేరుగా ఇంటికే సరుకులు అందించేందుకు ఇప్పుడు అన్ని సంస్థలూ సన్నద్ధంగా ఉండాల్సిన పరిస్థితి. మోర్, డీమార్ట్ లాంటి సూపర్ మార్కెట్లు సైతం ఇప్పుడు హోం డెలివరీ సేవలకు ప్రాముఖ్యాన్ని ఇస్తున్నాయి. బిగ్ బాస్కెట్, బ్లింకిట్, జెప్టో, ఇన్ స్టా మార్ట్ లాంటి కంపెనీల సంగతి తెలిసిందే. కానీ అసలు ఆట ఇప్పుడే మొదలుకానుంది. జియో మార్ట్ తన క్విక్ డెలివరీ సేవలను విస్తరిస్తున్నది. ఫ్లిప్ కార్ట్ కూడా ఈ రంగంలో వస్తున్నది. ఇక ఆన్‌లైన్ షాపింగ్‌లో విప్లవం తెచ్చిన అమెజాన్ ‘తేజ్’ పేరుతో వచ్చే ఏడాది త్వరితి సేవలను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటన్నిటి ఫలితం వినియోగదారుల మీదా, స్థానిక దుకాణాల మీదా, కార్మికుల మీదా ఎలా ఉండబోతుందన్నది ఆందోళన కలిగించే విషయం.

### అంత తేలిక కాదు...

తలపండిన సంస్థలు కూడా క్విక్ కామర్స్‌లో అడుగుపెట్టడానికి తటపటాయిస్తున్నాయి. దానికి కారణాలు లేకపోలేదు.

1 సత్వరమే వస్తువులను అందించడానికి తగినన్ని గోదాములను ఏర్పాటు చేసుకోవాలి.


2 వినియోగదారులు, డెలివరీ బాయ్స్ ఇద్దరూ తృప్తిపడేలా చేస్తూనే లాభాలను ఆర్జించగలగాలి.

3 ఏ ప్రాంతంలో ఎలాంటి సరుకులకు ఎక్కువ గిరాకీ ఉందో గమనించుకోవాలి.

4 ప్రారంభంగా వచ్చే నష్టాలను ఎలా తట్టుకోవాలి. పెట్టుబడులను ఎలా సేకరించాలి లాంటి విషయాల మీద ముందే ప్రణాళికలు ఉండాలి.

5 ఏ సరుకు ఎక్కడ ఉంది, ఎంత ఉంది, దానికెంత గిరాకీ ఉంది%ౌ% లాంటి సవాలక్ష విషయాలను ఠక్కున అందించేలా సమర్థవంతమైన సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉండాలి.

# బిలియనీర్స్ ఏ భారత్



**185 మందితో ప్రపంచ జాబితాలో మూడో స్థానం**

**2024లో 905 బిలియన్ డాలర్లకు సంపద**

శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది ఆగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

### చైనాలో తగ్గుముఖం

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

### ఆర్థిక అసమానతలతో ఎఫ్‌ఎంసీజీకి దెబ్బ

పట్టణాల్లో ఆర్థిక అసమానతల మధ్య అంతరం అంతకంతకు పెరుగుతున్నది. ఒకవైపు మధ్యతరగతి కుటుంబాలు తగ్గిపోతుండగా, మరోవైపు సంపన్న వర్గాలు అంతకంతకు పెరుగుతున్నారని నివేదిక వెల్లడించింది. 2019తో పోలిస్తే 2024లో సంపన్న వర్గాలు 86 శాతం మంది పెరగగా, ఇదే సమయంలో దిగువ, దిగువ మధ్యతరగతి కుటుంబాలు 25 శాతం తగ్గుముఖం పట్టారు. ఈ ప్రభావంతో ఎఫ్‌ఎంసీజీ రంగంపై తీవ్ర స్థాయిలోప్రభావం చూపుతున్నదని కాంతార ఇండియా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. లగ్జరీ, మధ్యతరగతి కుటుంబాల మధ్య పెరుగుతున్న అంతరంతో ఎఫ్‌ఎంసీజీ అమ్మకాలు భారీగా పడిపోయాయని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారి ఆదాయం తగ్గుముఖం పడుతుండటంతో వినియోగదారులు విశ్వాసం సన్నగిల్లుతున్నదని, దీంతో పట్టణ ప్రాంతాల్లో అమ్మకాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో సేల్స్ గణనీయంగా పడిపోయాయని ఇన్‌సైట్స్, దక్షిణాసియా ఎండీ సౌమ్య మోహంతీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణాల్లోనే అమ్మకాలు గణనీయంగా తగ్గాయని దేశీయ ఎఫ్‌ఎంసీజీ దిగ్గజాలైన హెచ్‌యూఎల్, బ్రిటానియా, టాటా కన్స్యూమర్ వర్గాలు ఆందోళన వ్యక్తంచేశాయి. పట్టణాల్లో సంపన్న వర్గాలు పెరిగినప్పటికీ కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయని, అదే గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తగ్గుముఖం పట్టినప్పటికీ గత త్రైమాసికంలో ఇక్కడ అమ్మకాలు పెరిగాయని పేర్కొన్నారు.

# సువెన్ ఫార్మా చేతికి అమెరికా సంస్థ!




రాష్ట్రానికి చెందిన సువెన్ ఫార్మాస్యూటికల్..అమెరికా కేంద్రస్థానంగా కార్యకలాపాలు అందిస్తున్న ఎన్‌జే బియో ఇండస్ట్రీలో మెజార్టీ వాటాను కొనుగోలు చేయబోతున్నది. 64.4 మిలియన్ డాలర్లతో(రూ.500 కోట్లకు పైమాటే) ప్రింజెక్షన్, ఎన్‌జే బియోలో 56 శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ఈ లావాదేవీ ఏడీసీ వంటి అభివృద్ధి చెందుతున్న పద్ధతుల్లో ఎండ్-టు-ఎండ్ సొల్యూషన్‌లను అందించే టెక్నాలజీకి అనుగుణంగా ఉన్నదని సువెన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ తెలిపారు. ఈ ఒప్పందం ఈ నెల చివరినాటికి పూర్తికాగలదన్న విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.

# అంబేడ్కర్ తాత్వికతకు ఆనాటి కవితాభాష్యం

రావూరి ఏకాంబరం రచించిన "అంబేద్కరో సమరసింహ" కావ్యం అంబేద్కర్ తాత్వికతను ఆధారంగా చేసుకొని దళిత చైతన్యాన్ని అలవోకగా పద్యీకరించింది. ఆయన సాహిత్యం ద్వారా సామాజిక న్యాయానికి, ప్రజా చైతన్యానికి అక్షర రూపం ఇచ్చాడుజాతీయోద్యమం, తదనంతర వామపక్ష, విప్లవోద్యమాల నేపథ్యంలో వెలువడిన కవిత్వంలో మహాత్మా గాంధీ, కారల్ మార్క్స్, లెనిన్, మావోల ప్రభావం ప్రగాఢంగా కనిపిస్తుంది. ఈ దిశగా కొంత పరిశోధన జరిగింది. ఆధునిక సాహిత్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రభావం గురించి సమగ్ర చర్చ జరగాల్సిన అవసరముంది. సమకాలీన సంక్లిష్ట సందర్భానికి ఈ చర్చ దారిదీపంలా వెలుగునిస్తుంది. రాజ్యాంగ నైతికత దిశగా సృజనకారులు దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది. ఆది ఆంధ్ర ఉద్యమం నుండి ఈనాటి దళిత ఉద్యమం వరకూ వెలువడిన వందేళ్ల సాహిత్యంలో అంబేద్కర్ స్ఫూర్తిని విశ్లేషిస్తేనే తెలుగు విమర్శ పరిపుష్టమవుతుంది. కుసుమ ధర్మన్న నుండి ఈనాటి దళిత కవుల వరకూ ఎంతోమంది అంబేద్కర్ ఆశయాలను సముచితంగా కవిత్వీకరించారు. అంబేద్కర్ తాత్వికతను శ్వాసగా ఏకైక ధ్యాసగా భావించి ప్రభావశీలమైన కవిత్వం, పాటలు రాసిన ప్రజాకవి రావూరి ఏకాంబరం. నిబద్ధుడైన 'భీమ' కావ్యకర్తగా కార్యకర్తగా అణగారిన వర్గాల్లో ఏకాంబరం అనంత చైతన్యాన్ని కలిగించాడు. అంబేద్కర్ సిద్ధాంతాన్ని 'సిరానిష్టం' చేసుకొన్న ప్రజాకవి రావూరి ఏకాంబరం, కృష్ణా జిల్లా పామర్రు సమీపంలోని నల్లకుంట గ్రామంలో 1924 సెప్టెంబర్ 24న జన్మించాడు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. మాల సామాజిక వర్గానికి చెందిన కుటుంబంలో పుట్టిన ఏకాంబరం ఎంతో కష్టపడి కాకినాడ పిఆర్ కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసించాడు. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన పౌర సంబంధాల అధికారిగా 20ఏళ్ళ సేవలందించాడు.గన్నవరం శాసన సభ్యుడిగా షెడ్యూల్ కాస్ట్ పెడరేషన్ పార్టీ నుండి పుచ్చలపల్లి సుందరయ్యపై పోటీ చేసి ఓడిపోయాడు. అంబేద్కర్ అడుగుజాడల్లో మడమ తిప్పకుండాసాగిపోయిన ఈ ధన్యజీవి 2001 ఏప్రిల్ 21న తుది శ్వాస విడిచాడు. విజయవాడ, గుడివాడ ప్రాంతాల్లో 1944లో జరిగిన బహిరంగ సభల్లో అంబేద్కర్ ఆంగ్ల ప్రసంగాన్ని తెలుగులోకి అనువాదం చేసిన ఏకాంబరం, ఆ మహా నాయకుని దృష్టిని ఆకర్షించాడు. ఈ సందర్భంలోనే ఏకాంబరం రాసిన "డాక్టరో అంబేద్కరా! నీ నాయకత్వం లోకమెల్లను మేలు కొల్పెను" అనే పాట ఉభయ గోదావరి జిల్లాల్లో 'భీమ' మంత్రమై మారుమోగింది. "ఇంత పెద్ద విశాలదేశము/ సెంటు భూమి మాకు లేదు/ కసవు గుంటలే కాపురాలు/ జోరుగా పెనుగాలి వీచెను/ బోరుమని జడివాన కురిసెను/ కూలి నాలి జనాళి కొంపలు/ కూలిపోతే కష్టమెవరికి/ మాలవాడని మాదిగోడని మారు పేరు చండాలుడాయని/ మాల మాదిగ లేకమైతే మారిపోదా కాలచక్రం" అంటూ లయాన్వితంగా సాగే ఈ పాటకు నేటికీ ప్రాసంగికత ఉంది. చోడగిరి చంద్రరావు వందలాది సభల్లో ఈ పాటను ఆలపించి, ప్రజలను ఉర్రూతలూగించాడు. ఈ పాట విని అంబేడ్కర్ ఆనంద పరవశుడై కన్నీరు పెట్టుకున్నాడని పొనుగుమట్ల విష్ణుమూర్తి తన పరిశోధనా గ్రంథంలో రాశాడు.రావూరి ఏకాంబరం ఆశు కవి. ప్రజాసమూహంలో పర్యటించే క్రమంలో సందర్భానుసారంగా ఆశువుగా, భావగర్భితంగా ఎన్నో పద్యాలు, పాటలు ఆలపించేవాడు. 1944 నుండి 1980 వరకూ ఏకాంబరం ఎన్నో పద్యాలు, పాటలు రాశాడు. వీటిలో చాలావరకు పత్రికల్లో ప్రచురితం కాకపోయినప్పటికీ పాత తరం అంబేద్కరీయుల గుండె గొంతుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. 1984లో రావూరి ఏకాంబరం సాహితీ ప్రచురణ కమిటీ ఏర్పడి ఆయన పద్యాల్లో కొన్నింటిని సేకరించి 'అంబేద్కరో సమర సింహ' పేరుతో పద్యకవితల సంకలనాన్ని ప్రచురించారు. 46 పద్య కవితలున్న ఈ సంకలనం ఎంతో విలువైనది. జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య, బొజ్జతారకం విశ్లేషణాత్మకమైన ముందు మాటలు రాశారు. ఆంధ్ర ప్రాంతంలో అంబేద్కర్ పర్యటించడానికి మూలకారకుడైన నందనార్ హరికి ఈ గ్రంథాన్ని అంకితం చేశాడు కవి. అంబేద్కర్ ఔన్నత్యాన్ని, ఆయన బహుముఖీన ఉద్యమ కార్యాచరణ ఆవశ్యకతను, దేశ పునర్నిర్మాణానికి అవసరమైన సాంస్కృతిక విలువలను ఈ కావ్యం ద్వారా ఏకాంబరం చాటిచెప్పాడు. "నీ మహోజ్వల నిరుపమ నిర్విరామ/ సర్వతోముఖ విప్లవ సమర జ్వాల/ సమతకు పునాది వేసెను భీమ రాయ! భావ విప్లవ సామ్రాజ్య సార్వ భౌమ" అంటూ, నాలుగు దశాబ్దాల పాటు సాగిన అపూర్వమైన అంబేద్కర్ పోరాటాన్ని నాలుగు పాదాల్లో ఏకాంబరం సముచితంగా పద్యీకరించాడు."దేశభక్తుడెవడొ, దేశద్రోహియెవడొ/ గతచరిత్ర తవ్వి కథలు చెప్పి" పాలకులకు అంబేడ్కర్ దిక్సూచిగా నిలిచాడని ఈ కవి నిర్ధారించాడు. కులం, మతం, సంస్కృతి, భగవద్గీత, ప్రజాస్వామ్యం, బ్రాహ్మణవాదం, ప్రతిభ, గాంధీతత్త్వం, రిజర్వేషన్లు, కులాంతర వివాహాలు తదితర అంశాలను అంబేద్కర్ ఆలోచనల వెలుగుల్లో ఈ కవి నిర్వచించాడు. వాటి చుట్టూ రాజకీయ రహస్యాలను బట్టబయలు చేశాడు. ఈ పద్య కవితా సంపుటి అంబేద్కర్ తాత్వికతకు ఒక సాహిత్య మేనిఫెస్టోలాగా, రావూరి ఏకాంబరం నిశిత విమర్శనా శక్తికి అక్షర దర్పణంలా కనిపిస్తుంది. నిష్ఠూరమైన నిజాలను, కఠినమైన వాస్తవాలను, ఆచరణ యోగ్యమైన సామాజిక సత్యాలను తన పద్యాల ద్వారా కవి తేటతెల్లం చేశాడు. "బోధిసత్వుపైన పోటీగా బ్రాహ్మణుల్/ మాంస భక్షణమును మానివేసి/ మాంసభక్షకులని" (గో మాంస భక్షణ) అంటరాని ప్రజలను వెలివేశారని బౌద్ధానికి వ్యతి రేకంగా రగిలిన అలనాటి కుహనావ్యూహాలను కవి తెలియ పరిచాడు. 'పీడిత జననేత భీమరాయ!', 'భీమరాయ అంబేద్కరో సమరసింహ!' లాంటి మకుటాలతో శతక శైలిలో ఏకాంబరం ఈ కావ్యాన్ని రచించాడు. 'విశ్వకళ్యాణదాయక', 'విప్లవాలరేడ', 'దళిత సాహితీ విధాత', 'నవ్య బౌద్ధధర్మ కావ్యశిల్పి' లాంటి ఔచితీమంతమైన విశేషణాలు అంబేద్కర్ అసాధారణ మూర్తిమత్వానికి నిదర్శనంగా కనిపిస్తాయి. ప్రాచీన, ఆధునిక సాహిత్యధోరణులపై ఏకాంబరం కన్నెర్ర జేశాడు. బాస, కాళిదాస, వ్యాస, వాల్మీకులు వస్తుపరంగా ఒకే మూస పద్ధతిలో కావ్య రచన గావించారని, "బ్రాహ్మణాధిక్యమున్, బ్రాహ్మణోద్ధరణ మున్ బోధించు గ్రంథాలు" (వ్యాసాదులు) రాసారని తద్వారా "బ్రాహ్మణేతరులను మానసిక బానిసలుగా" మార్చి వేశారని ఏకాంబరం తీవ్రంగాఆరోపించాడు."పాలు బోసి పెంచు పాడు సాహిత్యము/ మూఢ నమ్మకాలు ముదిరి పోవ" అంటూ అంధవిశ్వాసాలను పోషించేది పాడు సాహిత్యమని కవి త్రోసిపుచ్చాడు. సాహిత్యాన్ని మలుపు తిప్పిన అభ్యుదయ రచయితల సంఘం, విప్లవ రచయితల సంఘం పరిమితులను సాహసోపేతంగా ప్రశ్నించాడు. సాహిత్యంతో సమరభేరి మోగించిన ప్రగతి శీల రచయితలకు "దండెత్త కులముపై దమ్ములు లేవని" వాదించాడు. "అడ్డుగోడ కులము, అడ్డమస్పృశ్యత/ వర్గదృష్టి జంపు, ప్రగతి జంపు/ అడ్డుగోడ మరిచి అరచెదరేలరా!" (అరసం, విరసం) అంటూ కుల మనే అడ్డు గోడలు కూల్చకుండా విప్లవం విజయవంతం కాదని చెప్పిన అంబేద్కర్ దృష్టితో ఏకాంబరం రచయితలను నిరసించాడు. "మార్క్సును స్మరి యించు, మావోను స్మరియించు/ పిల్లి మొగ్గలేయు కుల మడ్డు పడగానే" అని మేధావుల వైఖరిని దుయ్యబట్టాడు. "పిట్సుబర్గులోన వెంకన్న ప్రతిమను/ దర్శనంబు చేసి పరవశించు/ శ్రీశ్రీయా మార్క్సిస్టు?" అని మహాకవిని కూడా నిలదీశాడు. దళితేతరులు అంబేద్కర్ స్మారక సభలను, వైశ్యేతరులు గాంధీ సభలను, కమ్మజనేతరుల్ త్రిపురనేని రామస్వామి చౌదరి స్మారక సభలను నిర్వహించినపుడే విశ్వ సోదర భావము వెల్లివిరుస్తుందని ఈ కవి పిలుపునిచ్చాడు. దళిత విద్యావంతులు, మేధావులు తమ జాతి లోని నిరుపేదల, నిరక్షరాస్యుల ఉద్ధరణకు ఏమాత్రం పాటుపడటం లేదని చివరి దశలో అంబేడ్కర్ బాధపడ్డాడు."దళిత మేధావులు దాసానుదాసులైరి/ దళిత మేధావులు దండగ సరుకైరి, దళితుల తెగనమ్ము త్రాష్టులైరి" అంటూ ఏకాంబరం విమర్శించాడు. దళిత ప్రతినిధులు పాలక 'పార్టీల పాలేర్లు'గా మారిపోతున్నారని ఆవేదన చెందాడు. ఈ మేధావులు దండకమ్ములు మాని, దళితుల చరిత్రను వెలికి తీయాలని, దాస్యభాష్యాలు మాని సూటిగా సత్యాలు తెలియచెప్పాలని హితవు పలికాడు. "నీవు పెట్టిన భిక్షకు నిజము తండ్రి! కుక్క మూతి పిందెలు కాచెనకట! అని కవి వాపోయాడు." "దాస్య జాడ్య జనిత దౌర్భాగ్య శేఖరుల్" అని తన జాతి జనులను ఆగ్రహంగా నిందించాడు. "సిద్ధాంతములు నాస్తి, రాద్ధాంతములు జాస్తి/ సిగపట్లు జాస్తయ్యె సిగ్గులేక/ స్వార్థ ప్రయోజనాల్, బహునాయకత్వాలతో" అంబేద్కరీయులే అంబేద్కరీయులకు ఆగర్భశత్రువులగా మారుతున్నారని ఆత్మ విమర్శ దృక్కోణంలో నుండి ఆరోపించాడు. బహుజనులకు మాల మాదిగలన్న చులకన అని, పై కులాలకు వీరు పచ్చి బానిసలని, కులపిశాచిని కూల్చంగా కలిసి రావాలని బహుజనులకు కవి పిలుపు చెప్పాడు. "మతకలహాలలో మృతి చెందు బహుజనుల్/ అగ్రకులోన్మాదులాదరికె రారు" అని మతకలహాల్లోని హింసను వ్యతిరేకించాడు. ప్రత్యేకంగా తెలుగు భాషా సాహిత్యాలను, వ్యాకరణాన్ని అధ్యయనం చేయనప్పటికీ ఏకాంబరం ప్రతిభావంతంగా పద్య రచన చేశాడు. పంచమాత్రా గణాల ప్రయోగంతో అలవోకగా సీస పద్యాలను పాఠకుల హృదయ క్షేత్రాల్లో కదం తొక్కించాడు. ప్రజాకవుల పాటల్లా వ్యవహారిక భాషలో ఆటవెలది, తేటగీతి పద్యాలను తీర్చిదిద్దాడు. కావ్య శిల్పానికి ప్రాధాన్యత నివ్వకుండా జనజాగృతియే ధ్యేయంగా, అంబేద్కర్ ఆశ యాల ప్రచారానికి, దళిత చైతన్యానికి వాహికగా పద్యాన్ని మలుచుకున్నాడు. నిశిత భావ ప్రకటనకు యతి ప్రాసలు ప్రతిబంధకమైన సందర్భంలో ఛందో నియమాలను కూడా ధిక్కరించాడు. అర్ధశతాబ్దం క్రితమే స్పష్టమైన అంబేద్కర్ దృక్పథంతో, ప్రగాఢమైన భావ సాంద్రతతో రావూరి ఏకాంబరం రాసిన 'అంబేద్కరో సమరసింహ' కావ్యం సమకాలీన సాహిత్యానికి గొప్ప స్ఫూర్తిని అందిస్తుంది.

# పల్లీయుల జీవన చిత్రం 'బందారం కథలు'





మట్టి పరిమళాన్ని తన గుండెలనిండా శ్వాసిస్తాడాయన. 'భూమి స్వప్నా'న్ని గాంచి, 'దివిటీ' పట్టుకొని 'నాగేటిచాలల్ల' తిరుగుతూ పరవశించి పాటలు పాడుకుంటాడు. సాకారం పొందిన తెలంగాణ అస్తిత్వాన్ని తన గుండెలనిండా నింపుకొని ఆనందడోలికల్లో తేలిపోతాడు. తెలంగాణ తల్లి మురిపెంపు బిడ్డడైన ఆయన పరిచయం ప్రత్యేకంగా అవసరం లేదు. ఆయనే బందారం కవి మందారం నందిని సిధారెడ్డి. పుట్టి పెరిగిన మట్టిని, కలబోసుకున్న అనుభూతులను, జ్ఞాన సంపదను అందించిన అనుభవాలను మననం చేసుకుంటూ వాటిని 'బందారం కథలు'గా పుస్తకాన్ని వెలువరించారు.'మూసీ' సాహిత్య మాసపత్రికలో గత రెండు సంవత్సరాలు ధారావాహికంగా వచ్చిన 24 కథల సమాహారం ఈ పుస్తకం. ఇందులో సంఘటనలు, సన్నివేశాలు, పాత్రలు అన్నీ 'బందారం' గ్రామ కేంద్రబిందువుగా సాగుతాయి. మొదటి కథ 'మా వూరి తీరు'లో ఊరి దేవత అయిన సారగమ్మను మీసాల మల్లయ్య అడవి నుంచి తీసుకొచ్చే వైనం చూపరులకు వెన్నులో వణుకు పుట్టిస్తుంది. సారగమ్మ కోసం తెచ్చే సంద్రకర్రను బండి మీద పెట్టుకొని ఎడ్ల స్థానంలో పులులను, పగ్గాల స్థానంలో పాములను పట్టి తీసుకొచ్చిన మీసాల మల్లయ్య వీరత్వం వర్ణించడానికి వీలులేనిది.'చెడ్డగడియ' అనే కథలో పాపయ్యను మంత్రగాడిగా భావించి, జయమ్మను చంపింది అతడేనని నిర్ధారించి, ఈడ్చుకొచ్చి ఊరిసాక్షిగా కొట్టి చంపడం ఆనాటి మూఢవిశ్వాసాలకు అద్దం పడుతుంది. 'నా తప్పు జెప్పకుంట ఈ జులుమేందయ్యా? ఈ తన్నుడేందయ్యా' అని కాళ్లావేళ్లా బతిమాలిన పాపయ్య మాటలు పాఠకులకు కన్నీళ్లు తెప్పిస్తాయి.ఆ ఊళ్లో వజ్రక్క తొమ్మిదవ యేట పెళ్లయి, పదవయేట వైధవ్యాన్ని పొందిన దురదృష్టవంతురాలు. సంసారసుఖం ఎరుగని అమాయకురాలు. నిష్కల్మష మనస్కురాలై ఊరందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, అందరినీ అక్కున చేర్చుకుంటూ, పరమేశ్వరుని చింతనలో జీవితాన్ని గడుపుతున్న అమృతమూర్తి. 'మనసు పాడుగాను%ౌ% మనసు' కథ ఆమెలో ఉన్నతత్వాన్ని తేటతెల్లం చేస్తుంది. ఒకనాడు కలలో పరమశివుని మగస్పర్శ తాకిన భావన ఆమెను ఆందోళనకు గురిచేస్తుంది. అపరాధభావన ఆమెను వెంటాడుతుంది. బాలునిగా ఉన్న సిధారెడ్డిని పిలిచి అతని ఎడమ కాలుతో తన గుండెమీద మూడుసార్లు తన్నించుకొని పరిహారం చేసుకున్నట్టుగా ఆమె భావించింది. పవిత్ర హృదయాంతరంగురాలైన ఆమె జీవితం ఆదర్శప్రాయం.ఇంకా%ౌ% ఇందులో తల్లి చెప్పిన మాట జవదాటక భార్యను కాపురానికి తీసుకెళ్లని అసమర్థుడైన భర్త గురించి చెప్పే 'కుంజీ', చనిపోయిన లేగదూడకు మనుషులకు చేసినట్టు అంతిమసంస్కారాలు చేసిన 'ఋణానుబంధాలు', ఆనాటి కరణీకపు దొరతనాల గురించి చెప్పే 'గడీవాసం', 'జాయిజాదు', 'నన్నె జీవులు', 'ఒక చీకటి రాత్రి' వంటి కథలు పాఠకులను ఊపిరిబిగబట్టి చదివిస్తాయి. నిలువరించకుండా చదివించే గుణం ఈ కథల్లో పుష్కలంగా ఉంది.ఇవి కేవలం బందారం కథలు కావు, తెలంగాణ భాషా సంస్కృతులకు ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజల్లోని అమాయకత్వానికి, అంధవిశ్వాసాలకు, మానవీయ అమానవీయ కోణాలకు, రాగద్వేషాలకు, ఆవేశాలకు, ఆదర్శాలకు, పట్టుబిగువులకు ప్రతిబింబాలుగా తెలంగాణ పల్లీయుల జీవన వైవిధ్యాలను అందించే చరిత్రలు. సందర్భాన్ని బట్టి వేమన, శేషప్ప కవుల పద్యాలను, వీరబ్రహ్మంగారి తత్త్వాలను ఉటంకించడం సిధారెడ్డి రచనాశిల్పానికి మచ్చుతునక. తెలంగాణ భాషాసౌందర్య విన్యాసం ఈ కథలకు మరింత వన్నె తెచ్చింది.చినుకై కురిసి, చెరువై నిండి, రచ్చబండ ముచ్చట్లతో, ఇంటింటి కలతలకు కన్నీరు పెట్టే సిధారెడ్డి తన కథలతో ప్రతి ఎదను ఆర్ద్రంగా స్పృశిస్తారు. 'మా ఊరే నాకు మరపురాని ప్రపంచం. తవ్వినంత సంపద. తోడినంత సారం' అని చెప్పుకొన్న ఆయన కలం నుంచి ఇంకా అనేక రచనలు వెలువడి తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపజేయాలని కోరుకుందాం.

# నెరుసు పూసుకున్న మెరుపులాంటి విమర్శ




'నెరుసు' అనగా 'పలుగురాళ్ల పొడి' అని నిఘంటువు అర్థం. రైతులు మొలక చల్లడానికి ముందు అలుకుడు బోనం చేసి, పలుగురాళ్లను ఏరుకొచ్చి, శుభ్రంగా కడిగి, పసుపుతో పుదిచ్చి, కుంకుమబొట్లు పెట్టి, కొబ్బరికాయను కొట్టి సేద్యాన్ని పండుగగా మొదలుపెడతారు. ఇది అచ్చమైన ప్రాకృతిక స్థానిక ఆధ్యాత్మికత.డాక్టర్ తండు కృష్ణకౌండిన్య రాసిన 'నెరుసు' విమర్శవ్యాసాల సంపుటిలో బహుజన దృక్ప థం, తెలంగాణ పోరాట అస్తిత్వం ప్రధానంగా కనిపిస్తాయి. బహుజన సాహిత్యానికి నెరుసు పూసి పదునుపెట్టిన మెరుపు వ్యాసాలు ఇందులో ఉన్నాయి. నెరుసు శీర్షికలో గొప్ప బహుజన తాత్వికత, స్ఫూర్తి ఉన్నాయి. గీతకత్తిని పదును పెట్టడానికి గౌడు బొడ్లో నెరుసు బద్ద లేదా చిడతబద్ద ఉంటుంది. దీనిని కుంకుడుచెట్టు కలపతో చేస్తారు. తెల్లటి పలుగురాళ్లను ముక్కలుగా చేసి, నెరుసు బండపై మెత్తగా దంచుతారు. ఈ రాతిపొడిని నెరుసు అంటారు. తండు కృష్ణకౌండిన్య బహుజన సాహిత్యాన్ని ఇరుసుగా, శాస్త్రీయ అలంకారిక విమర్శా పద్ధతులనే నెరుసును వాడి సునిశితమైన విమర్శామొగిని చేరారు. కర్మ సిద్ధాంతం కాదు, బతుకు సిద్ధాంతం కావాలని%ౌ% తలరాతలు కాదు, బతుకు రాతలు మారాలని చెప్పిన మహాత్మా జ్యోతిబా పూలేపై వనపట్ల సుబ్బయ్య రాసిన దీర్ఘకవిత 'బహుజన బావుటా'పై దీర్ఘకవితా లక్షణాలైన ఏక వస్తురూపం, సుదీర్ఘత, ప్రవాహగుణం, భాషాసారళ్యం గురించి అవసరానికి తగినట్టుగా కౌండిన్య చక్కగా విశ్లేషించారు. కవిత్వం ద్వారా ప్రకృతిని చిత్రించడంలో దిట్ట మునాసు వెంకట్ అని 'సరికొత్త కవిత్వానికి చిరునామా మెద'లో పేర్కొన్నారు.బీఎస్ రాములు, వల్లంపాటి వెంకట సుబ్బయ్య లాంటి వాళ్లస్థాయి కృషి ఈ పుస్తకంలో కనిపిస్తుంది. మేరెడ్డి యాదగిరిరెడ్డి మట్టికథకులు. ఈయన మట్టికథలు, కొలిమి, బొద్రాయి కథల్లో పేదరికం, కరువు, మూఢ నమ్మకాలతోపాటు రచయిత అలంకారిక ప్రయోగాన్ని విశ్లేషించారు. శీలం భద్రయ్య రాసిన 'లొట్టపీసు పూలు' కథల్లోని బహుజన అస్తిత్వాన్ని రచయిత విలక్షణ పదప్రయోగాలనూ పట్టి చూపించారు.దేవులపల్లి కృష్ణమూర్తి రాసిన బయటి గుడిసెలు నవలలో మొండిజాతి జీవితాల్లో నమ్మకాలను 'అట్టడుగు వర్గాల జీవన ప్రతిబింబం' పేరుతో వ్యాసం రాశారు. విజయం శాశ్వతం కాదని, పోరాటమే శాశ్వతమనే వట్టికోట జీవితం, సాహిత్యం గురించి రాసిన వ్యాసంలో సూత్రీకరించారు. బహుజన కవితోద్యమంలో నీలగిరి సాహితీ వృక్షమందించిన సాహిత్య ఫలం పగడాల నాగేందర్ అని 'మొగురం'పై అధివిమర్శవ్యాసంలో రాశారు.నిజాం నిరంకుశత్వానికి నిలువెత్తు దర్పణం గుర్రం బుచ్చిరాములు రాసిన యక్షగానం 'వీర తెలంగాణ'. ఇందులో నవీన రచనా ప్రయోగాలైన గణపతిస్తుతి మినహాయింపు, ఇష్టదైవ ప్రార్థన నిరసన, తెలంగాణ మాండలికం, దరువులు, పాటలున్నాయని పరిశోధించి చెప్పారు. ఆత్రేయ పాటల తాత్వికుడు. మాటల మాంత్రికుడు. ఆయన సాహిత్యాన్ని వ్యక్తినిష్టం చేయకుండా, సమాజనిష్టమైన సాహిత్యాన్ని రాశారని తెలిపారు. కూరెళ్ల కవిత్వంలోని మానవతా దృక్పథం, సాగర్ల సత్తయ్య కందపద్యాలతో మానవీయ విలువలు, నందిని సిధారెడ్డి కవితా హృదయం, ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ రుబాయిల కవిత్వ విశిష్టత, సవివరంగా విశ్లేషించారు. పిల్లల కోసం వ్యవహారభాషలో కథలు రాసిన అరుదైన కథకుడు పెండెం జగదీశ్వర్ అని పేర్కొన్నారు. పెరుమాళ్ల ఆనంద్ రెక్కవిప్పిన బాల్యం పిల్లల కవితల్లో అనుభూతి, సందేశం, మానవత, ఆలోచనాత్మక కవితలను వివరించారు.ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష నిండిన కవులు జూలూరు గౌరీశంకర్ దీర్ఘకవిత జూలూరి పథం, సుంకిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ అస్తిత్వ సాహిత్యం, కరీంనగర్ కవుల సంకలనం వల్లుబండ, అల్లం నారాయణ ప్రాణహిత వ్యాసాలు, సుంకర రమేష్ తెలంగాణ కవిత, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి కవితాసంకలనం ఢమరుకం. తెలంగాణ నేలలో ఆధ్యాత్మికత, తాత్వికత ఉంది. కౌండిన్య తండ్రి అచలగురువు. ఆ ప్రభావం పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞానం ఆధ్యాత్మికత వ్యాసంలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇందులో కాలజ్ఞాన మార్మికతను అర్థం చేసుకోవాల్సిన తీరు, సంఘ సంస్కరణ, ఆధ్యాత్మికతను చక్కగా విశ్లేషించారు.

# గుబాళిస్తున్న తెలంగాణ పల్లె పదం



1980వ దశకంలో 'ప్రతిఘటన' అనే సినిమా విడుదలైంది. విజయశాంతి అద్భుత నటనతో పాటు కోట శ్రీనివాసరావు విలనిజం, తెలంగాణ భాషలో ఆయన చెప్పే డైలాగులు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా సూపర్ హిట్ అయింది. కానీ, ఆ తర్వాత తెలంగాణ మాండలికానికి దుర్గతి పట్టింది.అనేక తెలుగు సినిమాల్లో విలన్లకు మాత్రమే తెలంగాణ మాండలికాన్ని పరిమితం చేసి, అది కూడా కృత్రిమమైన యాసతో పలికించడం పరిపాటి అయ్యింది. అత్యంత పురాతన వారసత్వం కలిగిన తెలంగాణ మాండలికాన్ని తద్వారా అపహాస్యం చేశారు. ఆ కాలంలో ఆ చిత్రాలను చూసిన ఆంధ్రా సోదరులు తెలంగాణ అంతా ఇలానే మాట్లాడుకుంటారని అనుకునేవారు. ఆ తర్వాత ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, ఆ తర్వాత తెలంగాణ సాహితీవేత్తల రచనలు తెలంగాణ మాండలికాన్ని తిరిగి నిలబెట్టాయి. ఆ ఉద్యమాల్లో తెలంగాణ పల్లె పదం జీవనది అయ్యి ప్రవహించింది. గద్దర్, గోరేటి వెంకన్న, అందెశ్రీ, దేశపతి శ్రీనివాస్ ఇంకా అనేకమంది యువసాహితీవేత్తల పల్లె పదం ఉద్యమగానమై నిలిచింది. వారిచ్చిన స్ఫూర్తి కావచ్చు, నేడు యూట్యూబ్‌లో ప్రపంచంలో అత్యధికంగా వీక్షించిన పాటలలో 'రాను బొంబైకి రాను..' అనే తెలంగాణ జానపద పాట ఐదో స్థానంలో నిలిచింది. రాము రాథోడ్, ప్రభ ఆలపించిన ఈ పాట యూట్యూబ్‌లో వైరల్ అవుతున్నది. పాలమూరు వాసి అయిన రాము ఈ పాటను రాశారు.ఒకప్పుడు వెక్కిరించిన భాషకు నేడు యావత్ ప్రపంచం పట్టం కట్టిందనడానికి ఈ పాటే ఓ నిదర్శనం. ఈ పాటలో హంగులు, ఆర్భాటాలు లేవు. పాండిత్య ప్రకర్ష లేదు. గ్రామీణ తెలంగాణ పదాలలో ఇద్దరు తెలంగాణ ప్రాంత ప్రేమికుల మధ్య సంభాషణగా సాగిపోతుంది.ఈ పాట ఎంత ప్రాచుర్యం పొందిందంటే దీనిపై చేసిన రీల్స్‌కు లక్షల్లో వ్యూస్ వస్తున్నాయి. ముఖ్యంగా బాలీవుడ్ పాటలకు డాన్స్ వేసి విశేష ప్రాచుర్యం పొందిన టాంజానియా దేశస్థుడు కిల్‌పాల్, జపాన్ మహిళలూ ఈ పాటపై నృత్యం చేస్తున్నారు. ఈ పాటలో ఇద్దరు ప్రేమికుల మధ్య సరస సంభాషణలు, తెలుగు గ్రామీణ పదాలు భాషాప్రాంత భేదాలు లేకుండా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ పల్లె పదం ఇక్కడ ప్రధాన ఆకర్షణ. ఈ పాటలో ప్రియుడు తన ప్రియురాలిని నికార్సైన తెలంగాణ పదాలతో 'అద్దాల మేడలున్నయే.. మేడల్లో మంచి చీరలుఉన్నయే.. చీరంచు రైకలున్నయి.. కొనిపిస్తా నాతో బొంబాయి రాయే..' అని అంటాడు. ఇక్కడ తెలంగాణ పదాల నిగారింపు 'రైకా', 'చీరంచు' లాంటి మాటలు వాడారు. 'సాలు అయ్యా సాలు', 'సాలు నీ ఝూటా మాటలు', 'సాలు నీ కుర్ర కోతలు' అని ప్రియురాలు చెప్పే పదాలతో తెలంగాణ జాణతనం ఒక మెరుపు మెరిసింది.గ్రామీణ తెలంగాణలో 'సాలు తీయ్', ఝూటా , 'కోతలు' అనే పదాలు విరివిగా వాడతారు. 'పిల్లా' అని ప్రియుడు చిలిపిగా పిలిస్తే 'పొలగా' అని ఆమె గడుసుగా సమాధానం ఇస్తుంది. ఇది తెలంగాణ ఆత్మీయ, అమాయక సంభాషణకు అద్దం పడుతున్నది. 'నేను బొంబాయికి రాను ఆగం గాను..' అని అమ్మాయి అంటుంది. ఇక్కడ 'ఆగం' అనే అచ్చ తెలుగు పదాన్ని ఉపయోగించుకున్నాడు రచయిత. ఈనాటికి తెలంగాణలో 'ఆగం' అనే మాటకు ఔచిత్యం ఉంది. రచయిత పాలమూరు వాడు కాబట్టి తన యాస, భాషకు పట్టం కట్టాడు. ప్రియురాలిని 'పాలమూరి పంచవన్నెవే', 'పైస కట్నం నేనొల్లనంటినే' అని అంటాడు. పాలమూరు జిల్లాకు పరిమితమైన 'వల్లను' అనే మాటను అందంగా వాడుకున్నాడు. కొం చెం గ్రాంథికం అయిన ప్రాణం అనే పదం కాక 'పానం' అనే అచ్చ తెలంగాణ పదాన్ని వా డుకున్నాడు. అచ్చ తెలంగాణ పదాల శబ్దం వినసొంపుగా ఉంటుంది.ముఖ్యంగా 'శారద కాంద్ర' పాటలలో తెలంగాణ శబ్ద సౌందర్యం ప్రకాశిస్తుంది. అదే కాకుండా 'గంగిరెద్దుల' వాళ్లు పలికే తెలంగాణ అలతి పదాలు గాఢమైన ఆధ్యాత్మిక అనుభూతితో పాటు శబ్దనుడికార ధ్వని ఆస్వాదింపజేస్తాయి. పశువులను 'జీవాలు' అని, చనిపోవడాన్ని 'జరిగిపోవడం' అనే తాత్విక పదాలు తెలంగాణ పదకోశంలో ఉన్నాయి. తెలంగాణ భాష ప్రాచీన తెలుగు సాహిత్య పదాలు నిలుపుకొన్నదని భాషా శాస్త్రవేత్తలు ఏనాడో అంగీకరించారు. ఇప్పుడు వాడుతున్న 'అన్నం' అనే పదం సంస్కృత పదం. 'బువ్వ' అనేది అచ్చ తెలుగు పదం. అలాగే పెయ్యి (శరీరం), మొగులు (మబ్బులు), గొల్లెం, కొలువు.. ఇవి నన్నయతో పాటు అనేకమంది ప్రాచీన కవులు వాడిన పదాలు.భౌగోళికంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాకముందు సినారె, దాశరథుల వారసత్వం ఉన్నప్పటికీ తెలంగాణ కవులు ఈ పదాలను వాడటానికి సంశయించేవారు. కానీ అనతికాలంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాటలకు అచ్చ తెలంగాణ పదాలు ప్రాణం పోశాయి. ఈ మాండలికంలో అలవోకగా చేరిన ఉర్దూ పదాలు కూడా అందంగా ఒదిగిపోయాయి.ఈ పరంపరలో తెలంగాణ యాసతో బిత్తిరి సత్తి, పల్లె రాములు, సదానందం, కొమరం వంటి వారు తమ ప్రతిభతో మరింత వన్నెతెచ్చారు. పత్రికారంగంలో 'నమస్తే తెలంగాణ' పత్రిక తెలంగాణ భాషకు పట్టం కట్టి తన వంతు కృషి చేసింది. ఈ నేపథ్యంలోనే చాలామంది ఔత్సాహిక గాయకులు తెలంగాణ భాషా సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తూ రాసిన అనేక పాటలు సామాజిక మాధ్యమాల్లో కొత్త హుషారును తీసుకువచ్చాయి. అంతకుముందు మంగ్లీ, కనకవ్వ, మధుప్రియ పాటలు విశేషంగా ఆకర్షిస్తే.. జానపద గాయని రచించి పాడిన 'ఓ పిల్లగా వెంకటేశా..' పెను సంచలనం సృష్టించింది. 'నేను రాను బొంబాయి' పాట కంటే ముందు ఈ పాట యూట్యూబ్‌ను ఒక ఊపు ఊపింది. ఇటీవల జానపద గాయని మల్లమ్మ పాడిన 'ఎర్ర ఎర్రని రుమాలు గట్టి..' పాట సంచలనం సృష్టించింది. ఈ పాటను రాజేంద్ర కొండా రచించారు. ఇలా పల్లె పాటలకు పట్టగట్టడం జానపద గాయకులకు స్ఫూర్తిదాయకం. మన పొరుగు దేశమైన పాకిస్థాన్‌లో 'కోక్' స్టూడియో నుంచి వచ్చిన 'పసూరి' అనే పాట ప్రపంచవ్యాప్తంగా జనాదరణ పొందినప్పుడు.. భారత్ నుంచి కూడా అటువంటి పాట ఒకటి వస్తే బాగుండు అని అనుకున్న దశలో మన తెలంగాణ జానపద పాట ఆ లోటును తీర్చింది.ఏ భాష అయినా తక్కువ, ఎక్కువ అని ఉండవు. ప్రతి భాషలో ఒక తెలియని సొగసు ఉంటుంది. కృత్రిమత్వం లేకుండా భాషలో నుడికారాన్ని ప్రదర్శిస్తే ప్రతి భాష, యాస అందంగా ఉంటాయి. మనసును దోచుకుంటాయి. ఇప్పుడు తెలంగాణ జానపదం విశ్వవ్యాప్తమైంది. వెక్కిరించిన చోట తిరిగి గౌరవంగా తలెత్తుకుంది. భాషాభిమానులందరూ తెలంగాణ నుడికార సౌందర్యానికి జేజేలు పలుకుతుంటే ఆ నుడికారం కాళోజీ ఆత్మకు నేడు ప్రణమిల్లుతున్నది.

## ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

### గతంలో 7 శాతంగా అంచనా




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

**ఒడిదొడుకులు**

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

## అంచనాలకుమించి రాణించిన ఇన్ఫోసిస్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ విశ్లేషకుల అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక లాభంలో 11.46 శాతం వృద్ధి నమోదైందని పేర్కొంది. ఐటీ సేవలకు డిమాండ్ ఊపందుకోవడం, వార్షిక విక్రయాల అంచనా మూడోసారి పెంచడం సంస్థకు కలిసొచ్చింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.6806 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.6,106 కోట్ల లాభంతో పోలిస్తే రెండంకెల వృద్ధిని సాధించింది. అలాగే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 7.6 శాతం అధికమై రూ.41,764 కోట్లుగా నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయంలో 4.5-5 శాతం వరకు పెరుగుదలవుండవచ్చునని గైడెన్స్‌లో పేర్కొంది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ..ఆర్థిక సేవలతోపాటు రిటైల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్ రంగంలో మార్పులు అధికంగా చోటు చేసుకుంటున్నాయని, దీంతో ఈ ఏడాది ఆదాయ వృద్ధిలో అంచనాను సవరించినట్లు చెప్పారు. కంపెనీ మొత్తం ఆదాయంలో బీఎఫ్ఎస్ఐ నుంచి మూడోవంతు సమకూరుతున్నదని, అత్యధికంగా సమకూరుతున్న అమెరికాలో 6.1 శాతం వృద్ధిని కనబరిచినట్లు చెప్పారు. గత త్రైమాసికంలో 5,591 మంది ఉద్యోగులు జతయ్యారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,23,379కి చేరుకున్నారు. ప్రస్తుతేడాది 15 వేల మంది ఉద్యోగ నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని, వీరితోపాటు 20 వేల మంది ఫ్రెషర్లను సైతం తీసుకోబోతున్నది.

### లాభాల్లో ముగిసిన మార్కెట్లు

## సెన్సెక్స్ 318 పాయింట్లు జంప్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో సెషన్‌లో లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 77,319.50 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,895.51 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 77,319.50 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 318.74 పాయింట్లు పెరిగి.. 77,042.82 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 98.60 పెరిగి.. 23,311.80 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 2669 షేర్లు లాభపడ్డాయి. మరో 1,132 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్ ఉన్నాయి. ట్రెంట్, టాటా కన్స్యూమర్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హెసీఎల్ టెక్, విప్రో నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.4 శాతం పెరిగింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఫార్మా మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, మీడియా, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ, ఆటో 0.5 నుంచి 2.5 శాతం పెరిగాయి.

## మూడో రోజూ లాభాలే 77 వేల మార్క్ దాటిన సెన్సెక్స్



అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగు నెలల కనిష్టానికి దిగిరావడంతో పాటు మదుపర్లు కొనుగోళ్లపై దృష్టి పెట్టడంతో సూచీలు వరుస లాభాలను అందుకుంటున్నాయి. ఈ వారంలో తొలి రోజైన సోమవారం భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నుంచి లాభాల బాట పట్టాయి. ఈ రోజు (గురువారం) కూడా లాభాల్లోనే కదలాడాయి. ఇండెక్స్‌లో హెవీ వెయిట్ షేర్లు లాభపడుతుండడం సూచీలపై సానుకూల ప్రభావం చూపిస్తోంది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల బాటలో సాగుతున్నాయి బుధవారం ముగింపు (76, 724)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. 77, 319 వద్ద గరిష్టానికి చేరుకుంది. ఆ తర్వాత కొద్దిగా దిగి వచ్చినప్పటికీ లాభాల్లోనే కొనసాగింది. చివరకు 318 పాయింట్ల లాభంతో 77, 042 వద్ద రోజును ముగించింది. మళ్లీ 77 వేల మార్క్‌ను దాటింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే లాభాలతో రోజును ప్రారంభించింది. చివరకు 98 పాయింట్ల లాభంతో 23, 311 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఎల్ అండీ టీ టెక్నాలజీ, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌ఎఫ్‌సీఎల్, ఇండియన్ బ్యాంక్ షేర్లు లాభాలు అందుకున్నాయి. ఒరాకిల్ ఫిన్‌సెర్వ్, కల్యాణ్ జువెల్లర్, ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాలను మూట్టగట్టుకున్నాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 584 పాయింట్ల లాభం ఆర్జించింది. బ్యాంక్ నిఫ్టీ 527 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.55గా ఉంది.

# రిలయన్స్ లాభం 18,540 కోట్లు

## క్యూ3లో 7.4 శాతం పెరిగిన ప్రాఫిట్



దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఆశాజనక పనితీరు కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికపు నికర లాభంలో 7.4 శాతం వృద్ధి నమోదైనట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. రిటైల్ వ్యాపారంతోపాటు టెలికం విభాగం అంచనాలకుమించి రాణించడం వల్లనే లాభాల్లో ఈ మాత్రమైన వృద్ధిని సాధించింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.18,540 కోట్లు లేదా ప్రతిషేరుకు రూ.13.70 చొప్పున ఆదాయాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.17,265 కోట్ల లాభం లేదా ప్రతిషేరుకు రూ.12.76తో పోలిస్తే సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2.27 లక్షల కోట్ల నుంచి రూ.2.43 లక్షల కోట్లకు ఎగబాకింది. రూ.3.5 లక్షల కోట్లకు చేరుకున్న రుణాలకోసం సంస్థ అధికంగా చెల్లింపులు జరపడం వల్లనే లాభాలు భారీగా పుంజుకోలేకపోయాయని కంపెనీ పేర్కొంది. సెప్టెంబర్ త్రైమాసికం నాటికి కంపెనీకి రుణాలు రూ.3.36 లక్షల కోట్లు, ఏడాది క్రితం ఇదే త్రైమాసికం నాటికి రూ.3.11 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**జియో లాభంలో 24 శాతం వృద్ధి**

దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో మరోసారి భారీ లాభాలను ఆర్జించింది. గత త్రైమాసికపు లాభంలో 24 శాతం వృద్ధిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.6,231 కోట్లుగా ఉన్న స్టాండలోన్ నికర లాభం గత త్రైమాసికానికిగాను 24.24 శాతం ఎగబాకి రూ.6,477 కోట్లకు చేరుకున్నది. కంపెనీ ఆదాయం రూ.25,368 కోట్ల నుంచి రూ.29,307 కోట్లకు ఎగబాకింది. డాటా వినిమయం ఊపందుకోవడం, సరాసరిగా డాటాపై వచ్చే ఆదాయం పెరగడం వల్లనే ఇది సాధ్యమైందని పేర్కొంది. ప్రస్తుతం సంస్థకు 48.21 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు. సరాసరి ఒక్కో కస్టమర్‌పై రూ.200 ఆదాయం సమకూరింది.

రిలయన్స్ రిటైల్ వెంచర్ లిమిటెడ్ నికర లాభం 10 శాతం వృద్ధితో రూ.3,458 కోట్లు ఆర్జించింది.

గత త్రైమాసికంలో కొత్తగా 779 స్టోర్లను ప్రారంభించింది. దీంతో మొత్తం రిటైల్ స్టోర్ల సంఖ్య 19,102కి చేరుకున్నాయి.

గత త్రైమాసికంలో రికార్డు స్థాయి ఎబిటా మార్జిన్లు ఆర్జించినట్లు, నికర లాభంలో కన్సాలిడేటెడ్ స్థాయికి చేరుకున్నది. డిజిటల్ సర్వీసులు, టెలికం సేవలకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లావడం కలిసొచ్చింది.

## టైటాన్ బ్యాటరీతో రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 14 సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. ఇందులో రియల్‌మీ 14 ప్రో 5జీ రియల్‌మీ 14 ప్రో ం 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు మూడు రంగుల ఆప్షన్లలో వస్తున్నాయి. గ్రే, కలర్ చేంజింగ్ పెరల్ వైట్ ఫినిష్ , బికనీర్ పర్పుల్ కలర్ ఆప్షన్లలో లభిస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్ 3 చిప్‌సెట్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్ సెట్ బ్యాటరీలతో వస్తున్నాయి. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 50మెగా పిక్సెల్ ప్రైమరీ సోనీ ఐఎంఎక్స్896 సెన్సర్ కెమెరాతోపాటు ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్, రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 80వాట్ల పాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

**రియల్‌మీ14ప్రో 5జీ సిరీస్ ఫోన్ల ధరలు ఇలా**

రియల్‌మీ 14 ప్రో 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999, 8జీబీ ర్యామ్ ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.26,999 పలుకుతుంది. ఈ ఫోన్ జైపూర్ పింక్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. రియల్‌మీ 14 ప్రోం 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ ం128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.29,999, 8జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12జీబీ ర్యామ్ ం256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.34,999 లకు లభిస్తుంది. ఈ ఫోన్ బికనీర్ పర్పుల్, పెరల్ వైట్, గ్రే రంగుల్లో లభిస్తుంది. అర్హత గల బ్యాంకు కార్డులపై కొనుగోలు చేసిన వారికి రూ.4,000 వరకూ క్యాష్ బ్యాక్ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ నెల 23 నుంచి రియల్‌మీ 14 సిరీస్ ఫోన్ల ప్రీ బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఫ్లిప్‌కార్ట్, రియల్‌మీ ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి.

**రియల్‌మీ14ప్రోం 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14 ప్రోం ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తోపాటు 6.83-అంగుళాల 1.5కే(1,272ఐ2,800 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే, 3840 హెర్ట్జ్ పీఎండబ్ల్యూ డిమ్మింగ్, 1500నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ డిస్‌ప్లే కార్నింగ్ గ్లాస్ 7ఐ ప్రోటెక్షన్‌తో పని చేస్తుంది. స్నాప్ డ్రాగన్ 7ఎస్ జెన్3 ప్రాసెసర్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ 1/1.56-అంగుళాల సోనీ ఐఎంఎక్స్896 ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టేబిలైజేషన్, 8- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్896 అల్ట్రావైడ్ షూటర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్ పెరిస్కోప్ కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్ విత్ అప్‌టూ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్, 6ఎక్స్ లాస్‌లెస్ జూమ్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. రియల్‌మీ14 ప్రోం ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై-ఫై 6, బ్లూటూత్ 5.2, జీపీఎస్, గ్లోనాస్, బైదూ, గెలీలియో, క్యూజడ్ఎస్ఎస్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 80వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6,000 ఎంఏహెచ్ కెపాసిటీ గల టైటాన్ బ్యాటరీతో వస్తోందీ ఫోన్.

**రియల్‌మీ14ప్రో 5జీ స్పెషిఫికేషన్స్**

రియల్‌మీ14ప్రో 5జీ ఫోన్ 6.77-అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 4,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 7ఐ కోటింగ్ ప్రొటెక్షన్ ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ 5జీ చిప్‌సెట్‌పై పని చేస్తుంది. ఈ ఫోన్ 50- మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 882 రేర్ కెమెరా విత్ ఓఐఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. డ్యుయల్ స్పీకర్స్ విత్ హై రెస్ సర్టిఫికేషన్ కలిగి ఉంటుంది. రియల్‌మీ14ప్రోం 5జీ ఫోన్‌లో మాదిరే కనెక్టివిటీ ఆప్షన్లు ఉంటాయి. సెక్యూరిటీ కోసం ఇన్‌డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 45వాట్ల చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఫోన్‌లు కోల్డ్ సెన్సిటివ్ కలర్ చేంజింగ్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్నాయి. ఉష్ణోగ్రతల్లో మార్పులకు అనుగుణంగా పెరల్ వైట్ వేరియంట్ ఫోన్ రంగులు మారుతూ ఉంటుంది. 16 డిగ్రీల సెల్సియస్ వద్ద ఫోన్ కలర్ తిరిగి వస్తుంది.

# పన్నుల భారం తగ్గించాలి

### ఇక్రా బడ్జెట్ విన్నపం




వచ్చే కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) భారం తగ్గించక తప్పదని ప్రముఖ రేటింగ్ సంస్థ ఇక్రా స్పష్టం చేసింది. ఈ భారం తగ్గితే తప్ప వినియోగ వ్యయం పెరిగి జీడీపీ వృద్ధిరేటు పుంజుకునే అవకాశం లేదని పేర్కొంది. గత సెప్టెంబరు త్రైమాసికంలో జీడీపీ వృద్ధిరేటు రెండేళ్ల కనిష్ఠ స్థాయి 5.4 శాతానికి పడిపోయిన నేపథ్యంలో ఇక్రా ఈ హెచ్చరిక చేసింది. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో మూలధన పెట్టుబడులు కూడా రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండాలని సూచించింది.

**రూ.1.4 లక్షల కోట్ల లోటు :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో కేటాయించిన రూ.11.11 లక్షల కోట్ల మూలధన పెట్టుబడుల్లో రూ.1.4 లక్షల కోట్లు లోటు ఏర్పడే అవకాశం ఉందని ఇక్రా ప్రధాన ఆర్థికవేత్త అది తి నాయర్ చెప్పారు. గత ఏడాది ఏప్రిల్-నవంబరు మధ్య కాలంలో మొత్తం మూలధన పెట్టుబడుల్లో 46 శాతం (రూ.5.13 లక్షల కోట్లు) మాత్రమే ఖర్చు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వచ్చే ఆర్థిక సంవత్సరానికి రుణ సేకరణను నియంత్రిస్తూ మూలధన పెట్టుబడులు రూ.11 లక్షల కోట్ల స్థాయిలో ఉండేలా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చర్యలు తీసుకోవాలన్నారు. 4.5 శాతం ద్రవ్య లోటు సాధ్యమే : ఆదాయ వృద్ధిరేటును పరిగణనలోకి తీసుకుంటే వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతం వద్ద కట్టడి చేయడం పెద్ద కష్టమేమీ కాదని నాయర్ స్పష్టం చేశారు. అపుడు మూలధన పెట్టుబడుల కోసం రూ.11 లక్షల కోట్లు కేటాయించడం సాధ్యమవుతుందన్నారు.

**దిగుమతులు కట్టడి చేయాలి : ఈవై**

పడిపోతున్న రూపాయి మారకం రేటును నిలబెట్టేందుకు వచ్చే కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రముఖ అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థ ఈవై సూచించింది. ఇందుకోసం దిగుమతులపై సుంకాలు పెంచాలని కోరింది. ఇలా చేయడం వల్ల డాలర్లకు గిరాకీ తగ్గి, రూపాయి మారకం రేటు కుదు టపడుతుందని తెలిపింది.

**పన్నుపోటు తగ్గించండి: క్రెడాయ్**

అందుబాటు ధరల (అఫర్డబుల్) గృహ ప్రాజెక్టులపై ఆదాయ పన్ను 15 శాతానికి కుదించాలని రియల్ ఎస్టేట్ రంగం కోరింది. అలాగే ఈ తరహా ప్రాజెక్టులు చేపట్టే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరింది. అలాగే అందుబాటు ధరల గృహ నిర్వచనాన్నీ ప్రస్తుతం రూ.45 లక్షల నుంచి మరింత పెంచాలని విజ్ఞప్తి చేసింది.

**టూ వీలర్లపై జీఎసటీ తగ్గించాలి : హీరో మోటోకార్ప్**

కనీసం 125 సీసీ వరకు సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై జీఎస్ టీని 28నుంచి 18 స్థాయికి కుదించాలని హీరో మోటోకార్ప్ కోరింది.




## మ్యాడ్ హీరోతో కొత్త సినిమాని ప్రకటించిన నిహారిక.. అమ్మడి ప్లానింగ్ మామూలుగా లేదు..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల తనయ నిహారిక యాంకర్‌గా, హీరోయిన్‌గా,నిర్మాతగా టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతుంది. హీరోయిన్‌గా నిహారిక చేసిన సినిమా ఒక్కటి హిట్ కాలేదు. దాంతో నిర్మాత అవతారం ఎత్తింది. నిహారిక నిర్మించిన కమిటీ కుర్రోళ్లు సినిమా సంచలన విజయం సాధించింది. ముందుగా హీరోయిన్ గా, తర్వాత వెబ్ సిరీస్ ల్లో నటించిందికానీ చివరకు నిర్మాతగా స్థిరపడింది. జొన్నలగడ్డ చైతన్యతో విడిపోయిన తర్వాత కొన్నాళ్లు వేదాంతం వల్లించిన నిర్మాత ఇప్పుడు కెరీర్‌లో స్థిర పడేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తుంది. నిహారిక ఇటీవలే చిరంజీవి విశ్వంభర చిత్రంలోని ఓ పాటలో షూటింగ్ లో పాల్గొంది. ఈ పాటలో సాయిధరమ్ తేజ్ కూడా పాల్గొన్నారు. నటిగా మంచి మార్కులు దక్కించుకోలేకపోయిన నిహారిక నిర్మాతగా సత్తా చాటుతుంది. కొత్త డైరెక్టర్, కొత్త నటీనటులతో చిన్న సినిమాగా వచ్చిన కమిటీ కుర్రోళ్లు చిత్రం 50 కోట్ల వసూళ్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది.. ఇప్పుడు నిహారిక నిర్మాతగా రెండో సినిమాతో పలకరించబోతుంది. నేడు నిహారిక తన రెండు సినిమాని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో ఫుల్ ఫామ్ లో ఉన్న నటుడు సంగీత్ శోభన్ హీరోగా నటించబోతున్నాడు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ సినిమాలతో పాటు ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, 3 రోజెస్.. పలు సిరీస్ లతో ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న సంగీత్ ఇందులో మెయిన్ లీడ్ పోషించబోతున్నాడు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అయితే ఈ ఇద్దరు గతంలో నిహారికతో కలిసి పని చేశారు. నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగం అయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా పని చేశారు. 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో సంగత్ శోభన్ ప్రధాన పాత్ర పోషించారు. ఇక సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి మానస శర్మ దర్శకురాలిగా పని చేశారు.

# హార్ట్ బ్రేకింగ్ అంటూ అనసూయ పోస్ట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూముల వివాదం ఎంత చర్చనీయాంశంగా మారుతుందో మనం చూస్తూనే ఉన్నాం. 400 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ ఏరియాగా డెవలప్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావించడంతో దీనికి వ్యతిరేఖంగా హెచ్ సి యు విద్యార్థులు గత కొన్ని రోజులుగా నిరసన గళం వినిపిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థుల అరెస్ట్ వ్యవహారం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థులకి పలువురు రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు సైతం సపోర్ట్ అందిస్తున్నారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ స్పందిస్తూ..ఐటీ పార్క్ కోసం 400 ఎకరాల చెట్లని ధ్వంసం చేయడం ఎందుకు .. డెవలప్ చేయాలి అంటే చెట్లు లేని భూములు చాలా ఉన్నాయి కదా అని నాగ్ అశ్విన్ ఇటీవల ప్రశ్నించారు. రేణూ దేశాయ్ కూడా చాలా ఎమోషనల్‌గా దీనిపై స్పందించింది. ఐటీ పార్కులు, ఆకాశాన్ని తాకే భవనాలు అన్నీ అవసరమే. కానీ కుదిరితే ఈ ఒక్క 400 ఎకరాలు వదిలేయండి. తెలంగాణ సిటిజన్ గా నేను వేడుకుంటున్నా. దయచేసి ఏదో విధంగా దీనిని ఆపండి సార్. ఒక తల్లిగా మాత్రమే నేను రిక్వెస్ట్ చేస్తున్నా. ఆ 400 ఎకరాల్లో విధ్వంసం వద్దు అని రేణు దేశాయ్ వేడుకున్నారు. రష్మీ, ప్రకాశ్ రాజ్ ఇలా పలువురు తమ వాదనలు వినిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే లిస్ట్‌లో అనసూయ కూడా చేరింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేస్తూ.. ఇది నిజంగా హార్ట్ బ్రేకింగ్ అంటూ రాసుకొచ్చింది. పచ్చని అడివి పూడ్చివేసే రోజు వచ్చింది. ఎరుపు రంగులో ఉన్న చెట్లు నేలకూలాయి అంటూ కామెంట్ పెట్టింది. ఇలా అనసూయ కూడా హెచ్‌సీయూ వివాదంపై తన సపోర్ట్ తెలియజేసింది. ఇక రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగుతూనే ఉంది. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టి బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పోలీసుల తీరుపై విద్యార్థులు, ప్రొఫెసర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.





# వీరమల్లు సందేహాలు తీరినట్టే

పవన్ కళ్యాణ్ అభిమానులు ఓజి జపం ఎక్కువ చేస్తున్నా ముందుగా వచ్చేది హరిహర వీరమల్లునే. మే 9 విడుదల తేదీ ఇటీవలే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఖచ్చితంగా మాట మీద ఉంటుందా లేదానే అనుమానాలు జనంలో లేకపోలేదు. ఇప్పటిదాకా వచ్చిన టీజర్లు, పాటలు బాగానే ఉన్నప్పటికీ ప్యాన్ ఇండియా మూవీకి కావాల్సిన ఎగ్జైట్ మెంట్ ని ఇంకా పూర్తి స్థాయిలో సృష్టించలేకపోయాయి. చూస్తేనేమో చేతిలో పట్టుమని నలభై రోజులు కూడా లేదు. ఇలాంటి పరిస్థితిలో నిజంగా వీరమల్లు అనుకున్న టైంకే వస్తుందా రాదానే డౌట్లు రావడం సహజం. వీటికో క్లారిటీ వస్తోంది. యూనిట్ టాక్ ప్రకారం హరిహర వీరమల్లు చివరి షెడ్యూల్ ఏప్రిల్ 7 నుంచి 14 వరకు జరగనుంది. ఇందులో పవన్ కాల్ షీట్లు అవసరమయ్యే రోజులు కేవలం నాలుగు. సో పెద్ద కష్టమేమీ కాదు. ఇప్పటికే షూట్ మొత్తం దాదాపు పూర్తయ్యింది. హీరో అవసరం లేని ఎపిసోడ్లన్నీ దర్శకుడు జ్యోతి కృష్ణ చకచకా తీసేశారు. క్రిష్ డైరెక్ట్ చేసిన భాగాన్ని దీంతో కలిపి ఒక ఫైనల్ ఎడిట్ కాపీని సిద్ధం చేసే పనిలో టీమ్ బిజీగా ఉంది. విఎఫ్ఎక్స్ మీద పలు విదేశీ కంపెనీలు వర్క్ చేస్తున్నాయి. అవి కూడా కొలిక్కి వచ్చినట్టే. సెన్సార్ ని ఏప్రిల్ చివరి వారంలోగా పూర్తి చేయాలనేది నిర్మాత ఏఎం రత్నం టార్గెట్. సో ఇక ఫాన్స్ నిశ్చింతగా హరిహర వీరమల్లు ప్రమోషన్లలో భాగం కావొచ్చు. ఇది మొదటి భాగం కావడంతో సీక్వెల్ ఎప్పుడు ప్లాన్ చేయాలనే దాని మీద కూడా త్వరలో నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇన్ సైడ్ ఇన్ఫో అయితే పార్ట్ 2 కూడా కీలక భాగం పూర్తయ్యిందట. పవన్ కళ్యాణ్ డేట్లు ఎక్కువ అవసరం లేకుండా వీలైనంత వేగంగా తీసేలా ప్లాన్ చేస్తున్నారట.



# హీరోయిన్ శ్రీలీలకు ముఖ్యమంత్రి బహుమతి .. ఎందుకంటే?

పెళ్లి సందడి తర్వాత టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది శ్రీలీల. ఇటీవలే నితిన్ సరసన రాబిన్‌హుడ్ మూవీతో ప్రేక్షకులను పలకరించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమా ఉగాది కానుకగా రిలీజై థియేటర్లలో సందడి చేస్తోంది. తెలుగులో స్టార్‌డమ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మకు బాలీవుడ్‌లోనూ అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ సిక్కింలో జరుగుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ అంతా కలిసి ఆ రాష్ట్ర సీఎంను కలిశారు. సినిమా షూటింగ్ కోసం సిక్కింను ఎంచుకున్నందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. ఈ నేపథ్యంలో కార్తీక్ ఆర్యన్, శ్రీలీల, అనురాగ్ బసుకు తమ రాష్ట్ర సంప్రదాయం ప్రతిబింబించేలా బహుమతులు అందజేశారు. అంతేకాకుండా మూవీ షూటింగ్ సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తిస్తాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎంఓ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ అనురాగ్ బసు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తమ మూవీని అద్భుతంగా తెరకెక్కిస్తామని వెల్లడించారు. ఇక్కడ షూటింగ్ సమయంలో ప్రజల నుంచి వస్తున్న మద్దతు, ప్రేమ పట్ల చాలా సంతోషంగా ఉందని కార్తీక్ ఆర్యన్ అన్నారు. మాకు భద్రత కల్పించినందుకు సిక్కిం పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మా షూటింగ్ సజావుగా పూర్తి చేసేందుకు సహకరిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిక్కింలోని ప్రకృతి దృశ్యాలు, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు తనను ఆకర్షించాయని హీరోయిన్ శ్రీలీల అన్నారు. ఈశాన్య రాష్ట్రానికి తన మొదటి పర్యటనను నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332